RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM




గుంటూరు, సంపుటి : 03 సంచిక : 118 | గురువారం 25 - 12 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 118 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 25 THURSDAY DECEMBER 2025 PAGES : 8 Rs :2-00

# ఏపీలో లెక్కలన్నీ తారుమారు..! ఈ ఏడాది టాప్ పొలిటిషియన్ ఆయనే..!

అమరావతి: ఏపీలో గతేడాది అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాజకీయ పరిణామాల్లో పెనుమార్పులు వచ్చాయి. ఐదేళ్లుగా అధికారంలో ఉన్న వైఎస్ జగన్ ను కాదని ప్రజలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, బీజేపీతో కూడిన ఎన్డీయే కూటమిని గెలిపించారు. ఆ తర్వాత పాలన మొదలుపెట్టిన ఎన్డీయే ఏడాదిన్నర పూర్తి చేసుకుంది. అయితే ఈ ఏడాదిన్నరలో చాలా లెక్కలు మారిపోయాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్, విపక్ష నేతగా వైఎస్ జగన్ అంచనాల మేరకు రాణించేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ప్రజల తీర్పు ఎలా ఉందో ఓసారి చూద్దాం.కూటమి సర్కార్ ఏడాదిన్నర పాలన సందరరేగా పలు సర్వేలు, గణాంకాలు వెలువడుతూనే ఉన్నాయి. అలాగే విపక్ష వైసీపీ అధినేత జగన్ పనితీరుపైనా చర్చలు జరుగుతూనే ఉన్నాయి. అయితే డిజిటల్ విభాగంలో అంటే ఇంటర్నెట్ లో ఆంధ్రప్రదేశ్ కు సంబంధించి యూజర్లు ఎక్కువగా సెర్చ్ చేసిన రాజకీయ నేతల జాబితా ఓసారి గమనిస్తే ప్రజల్లో ఆదరణ ఎవరికి ఎలా ఉందో అర్ధమవుతోంది. ఇందులో ప్రధానంగా గూగుల్ సెర్చ్ లో చంద్రబాబు, జగన్, లోకేష్, పవన్ లను జనం ఎక్కువగా సెర్చ్ చేశారు.అయితే సీఎంగా ఉన్న చంద్రబాబు, విపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్ కంటే డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కళ్యాణ్ కోసమే గూగుల్ లో ఎక్కువగా యూజర్లు ఈ ఏడాది సెర్చే చేశారని తెలుస్తోంది. గూగుల్ ఈ ఏడాది ట్రెండ్స్, ప్రజాభిప్రాయం ఆధారంగా నేతల ఆదరణ ఎలా ఉందో వెల్లడించింది. ఇందులో పవన్ కళ్యాణ్ టాప్ లో నిలిచారు. ఆ తర్వాత స్థానంలో చంద్రబాబు, జగన్, లోకేష్ ఉన్నారు. ఈ లెక్కన చూస్తే పవన్ కళ్యాణ్ ఈ ఏడాది టాప్ పొలిటిషియన్ గా జనం మద్దతు ఎవరికి లభించిందో తెలుస్తోంది.పవన్ కళ్యాణ్ ను యూజర్లు తన శాఖలకు సంబంధించిన అంశాలతో పాటు సనాతన ధర్మం, వారాహి డిక్లరేషన్, ఓజీ సినిమా విషయాల్లో ఎక్కువగా సెర్చ్ చేశారని గూగుల్ చెబుతోంది. అలాగే చంద్రబాబును రాష్ట్ర పాలన, కొత్త పెట్టుబడులు, వికసిత్ ఆంధ్రప్రదేశ్ వంటి అంశాల్లో ఎక్కువగా సెర్చ్ చేసినట్లు తెలిపింది. వైఎస్



జగన్ ను విపక్ష నేత పాత్ర, కేసులు, ప్రభుత్వంపై విమర్శలు వంటి అంశాల్లో ఎక్కువగా సెర్చ్ చేశారు. చివరిగా లోకేష్ ను ప్రపంచ టెక్ దిగ్గజాలను ఏపీకి తీసుకురావడం, యువత కోసం ఆయన చేపడుతున్న స్కిల్ రోడ్ మ్యాప్ వంటి అంశాల్లో సెర్చ్ చేశారు.

# కేసీఆర్ వ్యాఖ్యలపై ఏపీ మంత్రి పార్థసారథి ఫైర్

-ఏపీకి వస్తున్న పెట్టుబడులపై కేసీఆర్ వ్యాఖ్యలను తప్పుబట్టిన పార్థసారథి

-ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని మండిపాటు

-రెండు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలనేదే చంద్రబాబు లక్ష్యమని వ్యాఖ్య



అమరావతి:బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఏపీ మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ గురించి, ఏపీకి వస్తున్న పెట్టుబడుల గురించి కేసీఆర్ మాట్లాడిన తీరు అభ్యంతరకరమని మండిపడ్డారు. భాష, యాస, ప్రాసలపై పట్టు ఉందని ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదని అన్నా రు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఏపీకి వస్తున్న పెట్టుబడులపై మీకు ఏవైనా అనుమానాలు ఉంటే... వాటిని పారదర్శకంగా మీకు చూపిస్తామని కేసీఆర్ కు పార్థసారథి సూచించారు. ఏపీలో పెట్టుబడులు పెట్టిన వారు తెలంగాణలో కూడా పెట్టుబడులు పెట్టారని చెప్పారు. రెండు రాష్ట్రాలు అభివ ృద్ధి చెందాలనేదే తమ ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని... ఈ విషయాన్ని ఆయన ఎన్నోసార్లు చెప్పారని గుర్తు చేశారు. ఐదేళ్ల వైసీపీ విధ్వంసం నుంచి అమరావతిని అభివ ృద్ధి చేస్తుంటే... మీరు ఇలా మాట్లాడటం తగదని అన్నారు.

# అమర గాయకులు మొహమ్మద్ రఫీ, జాన్సన్ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23 :నటనాలయం నాటకం ద్వారా తెలుగు నాటక రంగంలో ప్రభంజనాన్ని సృష్టించిన రచయిత మోదుకూరి జాన్సన్ అని సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ తెలియజేశారు .బాపట్ల జమేదారు పేటలోని సాహితీ భారతి కార్యాలయంలో బుధవారం జరిగిన మోదుకూరి జాన్సన్ 37వ వర్ధంతి, అమర గాయకులు మహమ్మద్ రఫీ 101వ జయంతి సభకు నరసింహ వర్మ అధ్యక్షత వహించారు. జాన్సన్ నటనాలయం,దేవాలయం తదితర నాటకాలతో పాటు డక్కాభిషేకం అనే నవలను కూడా రచించారన్నారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ జాన్సన్ కరుణామయుడు, ఇంద్రధనస్సు, మానవుడు- దానవుడు, దేశోద్ధారకులు వంటి సినిమాలకు రచన చేశారన్నారు .సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ మహమ్మద్ రఫీ అమర గాయకులని అన్నారు. వారు దాదాపు 17 భాషల్లో వేయి చిత్రాలకు 7000 పాటలు పాడారని తెలియజేశారు .తెలుగులో భలే తమ్ముడు, ఆరాధన, తల్లా? పెళ్ళామా? అక్బర్ సలీం అనార్కలి వంటి సినిమాలో కూడా పాటలు పాడారన్నారు. సాహితీ భారతి సభ్యులు దగ్గుమల్లి శామ్యూల్ మాట్లాడుతూ జాన్సన్ "కదిలింది కరుణ రథం "అనే పాటలో క్రీస్తు ప్రభువు జీవితాన్ని అద్భుతంగా ఆవిష్కరించారన్నారు. ఈ సభలో ఎం జాకబ్ కస్తూరి శ్రీనివాసరావు బొడ్డుపల్లి శ్రీ రామ చంద్రమూర్తి,కే. కాళిదాసు తదితరులు పాల్గొన్నారు.

# రుషికొండ నిర్మాణాలపై మరో రెండు ఫ్లోర్లు వేసుకోవచ్చు: పయ్యావుల కేశవ్

- రుషికొండ ప్యాలెస్ వినియోగంపై సబ్ కమిటీ భేటీ
- హాస్పిటాలిటీ ఇండస్ట్రీ కోసం వినియోగించే అంశాన్ని పరిశీలించామన్న కేశవ్
- గత వైసీపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన కందుల దుర్గేశ్



విశాఖపట్నం: విశాఖలోని రుషికొండ ప్యాలెస్ వినియోగంపై ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ మూడవ సమావేశం ఈరోజు జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, పర్యాటక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ, ఏపీ టీఏ సీఈఓ ఆమ్రపాలి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు. మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి వర్చువల్గా చేరారు.ప్యాలెస్ను హాస్పిటాలిటీ ఇండస్ట్రీ కోసం వినియోగించాలా? అనే అంశాన్ని పరిశీలించామని పయ్యావుల తెలిపారు. హోటల్ కోసం అదనపు స్థలం కావాలని కొందరు అడిగారని చెప్పారు. రుషికొండ కింద ఉన్న 9 ఎకరాల్లో 7 ఎకరాలు సీఆర్ జెడ్ నిబంధనల పరిధిలోకి వస్తాయని, అందులో ఎలాంటి నిర్మాణం జరపరాదని స్పష్టంచేశారు.ఇక ప్యాలెస్ చివరి రెండు బ్లాక్లు ప్రజలకు, సాంస్కృతిక కార్యక్రమాలకు, టూరిజం అవసరాలకు ఉంచబడతాయని తెలిపారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి గ్రూపులు ప్రాజెక్టుల కోసం ముందుకు వచ్చాయని పయ్యావుల వెల్లడించారు. రుషికొండ నిర్మాణాలపై మళ్లీ రెండు ఫ్లోర్లు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. మరో మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ... ఆదాయం వచ్చే భవనాలను కూల్చి ప్యాలెస్ కట్టారంటూ గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. రుషికొండ వినియోగానికి సంబంధించిన అనేక ప్రపోజల్స్ వస్తున్నాయని తెలిపారు. రుషికొండ కింద 9 ఎకరాల్లో సముద్రం ఆటుపోట్ల కారణంగా రెండెకరాలు మాత్రమే అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

# సినిమా టికెట్ల రేట్లపై కీలక సమావేశం.. ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ ఏమన్నారంటే..!



అమరావతి: భారీ బడ్జెట్ తో తెరకెక్కే చిత్రాలకు ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు ప్రీమియర్ షోలకు, టికెట్ ధరలు పెంచుకోవడానికి అనుమతిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈరోజు ప్రభుత్వ ఉన్నతాధికారులు, సినీ ప్రముఖులతో ఏపీ సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేశ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సినిమా విడుదల అయ్యేటప్పుడు అప్పటికప్పుడు టికెట్ ధరలు పెంచుకోకుండా, ఒక సమగ్ర విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఇటు సినీ పరిశ్రమకు, అటు ప్రేక్షకులకు న్యాయం జరిగేలా టికెట్ రేట్లు ఉండేలా చర్చలు జరుపుతున్నామని వెల్లడించారు. సినిమా విడుదలైన ప్రతిసారి రేట్లు పెంచడం వల్ల చాలా ఇబ్బందులు వస్తున్నాయని దుర్గేశ్ తెలిపారు. ప్రతిసారి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, టికెట్ రేట్ల పెంపుకు సంబంధించి ఒకే జీవో ఉండేలా నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఆర్టిస్టుల రెమ్యునరేషన్ పై కూడా చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# వినియోగదారులు చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 24**

వినియోగదారులు తమ హక్కులను పరిరక్షించేందుకు చట్టాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట అన్నారు. బుధవారం జాతీయ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మున్సిపల్ హై స్కూల్ ప్రాంగణంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో జాయింట్ కలెక్టర్ భావన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు జిల్లా పౌరసరఫరాల అధికారి జమీర్ భాష అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ భావన మాట్లాడుతూ మార్కెట్లో ధరల నియంత్రణ తోపాటు, వస్తువుల తయారీలో నాణ్యత లోపిస్తే వాటిపై వినియోగదారుల ఫోరంలో, లేదా డిజిటల్ న్యాయ పాలన ద్వారా సమర్థ సత్వర పరిష్కారం చేసుకోవచ్చన్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, గ్రామ సచివాలయాల సిబ్బందికి వినియోగదారుల హక్కులపై శిక్షణ నిర్వహించాలని సూచించారు. తద్వారా వినియోగదారుల సమస్యలను గ్రామస్థాయిలోనే సచివాలయాల ద్వారా పరిష్కరించుకోవచ్చని చెప్పారు. వినియోగదారుల హక్కుల భంగం వాటిల్లితే ఫిర్యాదు చేసి ఆ సమస్యను తక్షణమే పరిష్కరించుకునే మార్గాన్ని సుగమం చేసుకోవాలని తెలియజేశారు. సభలో ఫోరం ఫర్ బెటర్ వ్యవస్థాపకులు పీసీ సాయిబాబా మాట్లాడుతూ అనుచిత వ్యాపార పద్ధతులు అరికట్టాల్సిన బాధ్యత వినియోగదారులపై ఎంతైనా ఉందని అన్నారు. ఆహార కల్తీ, తూనికలు, ధరల్లో వ్యత్యాసం తో పాటు, వస్తువులు కొనుగోలు చేసిన తర్వాత తగిన రసీదు గ్యారెంటీ, వారెంట్ విధిగా తీసుకోవాలన్నారు. వస్తువులు ఎంపిక చేసే హక్కు పౌర సేవలను వినియోగించుకోవాలన్నారు. డిజిటల్ లావాదేవీలు చట్ట పరిధిలోకి వచ్చాయని చెప్పారు. బాపట్ల తహసిల్దార్ షేక్ సలీమా మాట్లాడుతూ డిజిటల్ న్యాయపాలన ద్వారా వినియోగదారులు హక్కులు సాధించుకోవాలన్నారు. ఆన్ లైన్ లో ఈ ఫైలింగ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినియోగదారులు తప్పనిసరిగా వస్తువులు మ్యానుఫ్యాక్చరింగ్, ఎక్స్పైరీ తేదీలను గమనించాలన్నారు. వస్తువుల నాణ్యత ప్రమాణాలు హాల్ మార్క్ చూసుకోవాలన్నారు. వినియోగదారులు తమ హక్కులను కాపాడుకోవాలన్నారు. జిల్లా రవాణా అధికారి పరంధామ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల చట్టంపై ప్రజలలో అవగాహన కొరవడిందన్నారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా వినాయక దారులు మోసపోకుండా చట్టం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం తదితర పోటీల్లోని విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ 5000, ద్వితీయ బహుమతి రూ 3000, తృతీయ బహుమతి రూ 2000 నగదు బహుమతులు, సర్టిఫికెట్లను జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట అందజేశారు. అనంతరం లీగల్ మెట్రాలజీ కంట్రోలర్ లిల్లీ, డీఎస్ఓ జమీర్ భాష జెసి భావన వశిష్టతను దుశ్యాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. సభలో పాల్గొన్న అతిథులకు జ్ఞాపికలు ప్రధానం చేశారు. ఈ సభలో జిల్లా పౌర సరఫరాల పంపిణీ



డిఎం శ్రీలక్ష్మి, బాపట్ల జిల్లా సైన్సు ఆఫీసర్ ఎండి. సాదిక్,మున్సిపల్ హై స్కూల్ హెచ్ఎం రాజశ్రీ, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి నాయకులు షేక్ దిలీప్, జిల్లా వినియోగదారుల సంఘం ప్రధాన కార్యదర్శి ఆట్ల బాలాజీ రెడ్డి, జిల్లా వినియోగదారుల ప్రొటెక్షన్ సభ్యులు సయ్యద్ మతిన్,ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్, జిల్లా వినియోగదారుల కేంద్రం కన్వీనర్ ఇమ్మానుయేల్, డిప్యూటీ డిఇఓ శివ బాబు, అకడమిక్ గైడెన్స్ అండ్ మానిటరింగ్ ఆఫీసర్ షేక్ యాసిన్ బాబా, సివిల్ సప్లై డీటీలు ఫణి కుమార్, అబ్దుల్ గఫూర్, కిషోర్ కుమార్ లతోపాటు, చౌకధర డిపో డీలర్స్ అసోసియేషన్ సభ్యులు డి. నారాయణ, జి.వెంకటేశ్వర్లు, శీలం శ్రీనివాసరావు, దారా అశోక్, రమేష్ ఎన్జీవోలు, చౌక ధర డిపో డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టుల పనులు వేగవంతం చేయాలి



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23 :**
జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి వినోద్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, రైల్వే, పర్యాటక, ఫిషరీస్,విద్య, వైద్య శాఖలకు సంబంధించి జిల్లాలో జరుగుతున్న ప్రాజెక్టు పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జరుగుతున్న వివిధ ప్రాజెక్టుల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు.అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యం, రహదారులు మెరుగ్గా ఉంటే వెనువెంటనే అభివృద్ధి జరుగుతుందన్నారు. ముఖ్యంగా జాతీయ రహదారుల నిర్మాణాలతో ప్రజల ప్రయాణాలు ఎంతో సులభంగా మారుతాయన్నారు. వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి- 167 ఏ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు-నిజాంపట్నం రహదారి నిర్మాణం, నిడుబ్రోలు-చందోలు ఆర్ అండ్ బి రహదారి విస్తీర్ణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కర్లపాలెం-గణపవరం రహదారి పనులు ప్రతివారం పురోగతిపై నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్మాణాలపై సూక్ష్మ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. స్వదేశీ దర్శన్ కింద మంజూరైన ప్రాజెక్టు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సూర్యలంక బీచ్ లో నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు. బోటింగ్ కొరకు కెనాల్ చుట్టూ చిల్ల చెట్లు తొలగింపు పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. వాహనాలకు పార్కింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. హరిత రిసార్ట్స్ భవనం ఆధునికీకరణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం అత్యంత వేగంగా చేయాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ల్యాబ్ నిర్మాణం త్వరలో పూర్తిచేసి ప్రారంభించాలన్నారు. ఆర్టిజం సెంటర్, భవిత సెంటర్ల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలన్నారు. పిల్లల సంక్షేమానికి తగినట్టుగా నిబంధనలు సవరించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులను తొలగించుకుంటూ లక్ష సాధన వైపు అధికారులు పని చేయాలన్నారు. ఈ సమావేశంలో సంబంధిత ఆయా శాఖల అధికారులు శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్ని అప్రమత్తం చేయండి

## స్క్రబ్ టైఫస్ పై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ సూచన

**రాయల్ జర్నలిజం (కర్లపాలెం), డిసెంబర్ 23 :**
స్క్రబ్ టైఫస్ పై అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచన చేశారు. కర్లపాలెం మండలంలో ఒక యువకుడు ఈ వ్యాధితో మృతి చెందాడన్న వార్త తనను తీవ్రంగా కలిసి వేసిందని అన్నారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వెల్లడించారు. జరిగిన సంఘటన దురదృష్టకరమని పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ తో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడారు. వైద్య ఆరోగ్యశాఖ తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో, విస్తృత స్థాయిలో సర్వే చేయాలని అన్నారు. ప్రతి ప్రాంతంలో వైద్య సిబ్బంది పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం అజాగ్రత్త చేయకుండా ప్రజలందరూ వైద్య సిబ్బందికి సహకరించాలని అన్నారు. ప్రాథమిక స్థాయిలో ఈ వ్యాధిని గుర్తిస్తే ఎటువంటి ప్రాణాపాయం ఉండదని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ అన్నారు. ఈ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహనతో ఉండటమే ప్రధాన కర్తవ్యం గా భావించాలని అన్నారు.నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు



అధికారులకు విజ్ఞప్తి చేశారు. వ్యాధికి సంబంధించి ఏమాత్రం లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యుడిని సంప్రదించాలని నరేంద్ర వర్మ నియోజకవర్గ ప్రజలను కోరారు. బాపట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నిరంతరం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండటంతో పాటు, వ్యాధి ప్రభలే అవకాశం ఉన్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే సంబంధిత వైద్య అధికారులకు సమాచారం అందించాలని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు విజ్ఞప్తి చేశారు.

# క్రీడల పోటీల్లో బాపట్ల పాలిటెక్నిక్ కళాశాలకు ఓవరాల్ ఛాంపియన్



(బాపట్ల), డిసెంబర్ 24 :
నల్లపాడులోని ఎం.బి.టి.ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల లో జరిగిన పాత గుంటూరు జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ క్రీడా పోటీలు 2025లో, బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల, సెకండ్ షిఫ్ట్ పాలిటెక్నిక్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి, వివిధ క్రీడలలో అగ్రస్థానాలను సాధించి, ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. బుధవారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో భాగంగా, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు విద్యార్థులను సన్మానించి, మరింత కష్టపడి ఆడి కళాశాలకు మరింత కీర్తిని తీసుకురావాలని ప్రోత్సహించారు. క్రీడా కోటాలో, ఉదాహరణకు ఈసెట్, గేట్ వంటి పరీక్షలలో ఇది విద్యార్థులకు వ్యక్తిగతంగా ప్రయోజనం చేకూరుస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉంటే, మానసికంగా కూడా బలంగా ఉంటారని, తద్వారా చదువులు సమర్థవంతంగా సాగుతాయని కూడా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు , కార్యదర్శి మానం నాగేశ్వరరావు , సంయుక్త కార్యదర్శి దొడ్డపనేని వెంకయ్య చౌదరి, కోశాధికారి కోట బ్రహ్మయ్య , ప్రిన్సిపాల్ ఎన్. రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. రవికుమార్ పాల్గొన్నారు.

# క్రీస్తు బోధనలు సమాజానికి మార్గదర్శకం

## బాపట్ల జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు: విన్నకోట



**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 24:**
క్రిస్మస్ పండుగ సందర్భంగా బాపట్ల జిల్లాలోని క్రైస్తవ సోదరీ సోదరీమణులకు అఖండ ఫౌండేషన్ అధ్యక్షులు, జనసేన నాయకులు విన్నకోట సురేష్ తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం నియోజకవర్గంలో ఉన్న చర్చిలకు అరటి గెలలను ఫలహారముగా అందజేశారు. ఈ సందర్భంగా చర్చిలలోని దైవజనులు విన్నకోట సురేష్ కు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు. విన్నకోట సురేష్ మాట్లాడుతూ యేసుక్రీస్తు బోధించిన శాంతి, సోదరభావం నేటి సమాజానికి ఎంతో అవసరం. ద్వేషం ఉన్న చోట ప్రేమను, కష్టం ఉన్న చోట కరుణను చూపడమే నిజమైన క్రిస్మస్ పండుగ అంతరార్థం అని పేర్కొన్నారు. క్రీస్తు జీవితం నుండి స్ఫూర్తి పొంది, సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే తమ లక్ష్యమని ఆయన వివరించారు. నియోజకవర్గంలో పేద ప్రజల కోసం త్వరలోనే అఖండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పవన్ కళ్యాణ్ ఆశయాల సాధన కోసం బాపట్ల నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని సురేష్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారమే ఎజెండాగా అఖండ ఫౌండేషన్ జనసేన కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉంటారని ఆయన స్పష్టం చేశారు. మత



సామరస్యాన్ని కాపాడుతూ, అందరం కలిసి బాపట్ల అభివృద్ధికి కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి, పేరం గరుడాచలం నాయుడు తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారి, కర్లపాలెం మండల అధ్యక్షులు గొట్టిపాటి శ్రీకృష్ణ, జనసైనికులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**రాయల్ జర్నలిజం (బాపట్ల), డిసెంబర్ 23 :**
జాతీయ రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల రూరల్, కర్లపాలెం, చందోలు, చెరుకుపల్లి, భట్టిప్రోలు, రేపల్లె టౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని జాతీయ రహదారి 216పై ఉన్న బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ ప్రోన్ ప్రదేశాలను బుధవారం జిల్లా ఎస్పీ పరిశీలించారు.బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హెూలీ క్రాస్ హై స్కూల్, హైజర్‌పేట, కర్లపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని సతీష్ ఫుడ్ పార్క్, చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని రెడ్డిపాలెం సెంటర్, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్, చెరుకుపల్లి గ్రామంలోని అంబేద్కర్ సెంటర్, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని వేమవరం జంక్షన్, ఓలేరు జంక్షన్‌ల వద్ద తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను పరిశీలించారు.జాతీయ రహదారుల్లో కలిసే అప్రోచ్ రోడ్ల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, స్పీడ్ బ్రేకర్లు ఉన్నట్లు వాహనచోదకులు దూరం నుంచే గుర్తించేలా వాటి ముందు తెలుపు రంగు గీతలు వేయాలన్నారు. స్కూల్ జోన్లు, పాదచారులు రహదారి దాటే ప్రాంతాల్లో కచ్చితంగా హెచ్చరిక బోర్డులు వాహనదారులకు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని, జీబ్రా క్రాసింగ్ లైన్లు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి సమర్థవంతంగా పనిచేసేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా జాతీయ రహదారులపై వాహన వేగాన్ని నియంత్రించేందుకు రేడియం స్టిక్కర్లు అంటించిన డ్రమ్ములు, ఎరుపు రంగు స్టాప్ బోర్డులు, పసుపు (ఎల్లో) బ్లింకింగ్ లైట్లు ఏర్పాటు చేయాలని, పోలీస్ 3డి ఇమేజ్‌లు, స్లోగన్ బోర్డులు, తగిన లైటింగ్ ఏర్పాటు చేయాలని పోలీస్, హైవే అధికారులను ఆదేశించారు. అలాగే ఓలేరు జంక్షన్ వద్ద అప్రోచ్ రోడ్ల ఎత్తు పెంచేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో రోడ్డు భద్రత అంశాన్ని ప్రథమ ప్రాధాన్యంగా తీసుకొని, ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డీజీపీ హరీష్ కుమార్ గుప్తా సూచనల మేరకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.జిల్లాలో ఎన్ హెచ్ %-%16, ఎన్ హెచ్ 216, నాఎం హైవేలు ప్రధానంగా వెళుతున్నాయని, దాదాపు 183 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు జిల్లా గుండా ప్రయాణిస్తున్నాయని తెలిపారు. జాతీయ రహదారులపైనే అధికంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామన్నారు. ఈ మూడు జాతీయ



రహదారులపై 9 రోడ్ సేఫ్టీ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి స్క్వాడ్‌లో పోలీస్ సిబ్బందితో పాటు జాతీయ రహదారి సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, టోల్ ప్లాజా సిబ్బంది ఉంటారని, వీరందరికీ ప్రత్యేక శిక్షణ అందించామని తెలిపారు. వీరు జాతీయ రహదారులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలకు చేరుకొని సహాయక చర్యలు చేపట్టి, ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి నివేదికలు అందిస్తారని వివరించారు. హైవేల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలపై హైవేల్లోకి ప్రవేశించడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇటీవల కర్నూలు దుర్ఘటన తర్వాత జిల్లాలో ప్రైవేట్ బస్సులు, భారీ వాహనాలపై ప్రతిరోజూ రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని, డ్రంక్ అండ్ డ్రైవ్, ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే కొన్ని ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల డ్రైవర్లు, నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. ప్రజలు కూడా పోలీస్ శాఖ అందిస్తున్న సేవలను గుర్తించి, రోడ్డు భద్రత నియమాలను పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల, రేపల్లె డీఎస్పీలు జి.రామాంజనేయులు, ఏ. శ్రీనివాసరావు, సంబంధిత పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్ఐలు, జాతీయ రహదారి%-%216 అధికారులు, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రైతులు రబీ పంట ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలి




**రాయల్ జర్నలిజం ( పర్చూరు), డిసెంబర్ 24:**
రైతులు రబీలో సాగు చేసిన పంటలను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి ఎస్ వి పి కుమారి అన్నారు. బుధవారం మండలంలోని అనంతవరం, సూరవరపు పల్లె గ్రామాలలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీ సీజనుకు ఈ పంట నమోదు మొదలు పెట్టామని, పంటలు సాగు చేసిన రైతులందరూ పంట నమోదుచేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేయించుకొంటేనే పంట ఉత్పత్తులు మద్దతు ధరకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవడానికి వీలవుతుందన్నారు. కౌలు రైతులు కూడా భూమి యొక్క ఖాతా నెంబర్, సర్వే నంబర్, సాగుదారుని ఆధార్, తీసుకువచ్చి పంట నమోదు చేసుకోవాలన్నారు . ప్రభుత్వ జి. ఓ.740 ప్రకారం నల్లబర్లీ పొగాకు సాగు నిషేధం అని తెలిపారు. తెల్ల బర్లీ సాగు చేసే వాళ్ళు కంపెనీ వారి నుండి 100శాతం కొనుగోలుకు ఒప్పంద పత్రం తీసుకోవాలన్నారు. తదుపరి పెసర పొలాన్ని సందర్శించి రసం పీల్చు పురుగులైన తామర పురుగు ఉధృతిని గమనించి నివారణ చర్యలు సూచించారు. ఎకరాకు ఎసిఫేట్ 300 గ్రాములు లేదా అసిటామీప్రైడ్ 60 గ్రాములు లేదా ఫిప్రొనిల్ 400 ఎంఎల్ పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గుదే తారక రామారావు, కొరటాల వంశీకృష్ణ, కోయ సతీష్ కుమార్, నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, పోపూరి సాంబశివరావు, కొరటాల వీరయ్య చౌదరి, నర్రా చంద్రశేఖర రావు,వి ఏ ఏ సీమా, రైతులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో ‘ఓవర్’ చేస్తే జైలుకే..

## ఈ ప్రాంతాల్లో డ్రంకెన్ డ్రైవ్, సీపీ సజ్జనార్ వార్నింగ్



హైదరాబాద్: క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగరంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. యువత బైక్ రేసింగ్‌లు, అతివేగంతో వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని సీపీ హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్‌పై ఉక్కుపాదం మోపేందుకు 100 చోట్ల తనిఖీ కేంద్రాలు ఏర్పాటు చేశారు.క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకల వేళ నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టింది. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ మంగళవారం బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పండుగ సీజన్‌లో శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా హాట్‌స్పాట్లు, పాత నేరస్థుల కదలికలు, గతంలో నేరాలు జరిగిన ప్రాంతాలపై డేగ కన్ను వేయాలని పోలీస్ అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా రద్దీగా ఉండే ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని సూచించారు.నగర యువతను ఉద్దేశించి సీపీ కఠిన హెచ్చరికలు జారీ చేశారు. డిసెంబర్ 31 అర్ధరాత్రి వేళ కొత్త ఉత్సాహంలో రోడ్లపైకి వచ్చి బైక్ రేసింగ్‌లు, ర్యాష్ డ్రైవింగ్ లేదా అతివేగంతో వాహనాలు నడిపితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భద్రతను పర్యవేక్షించేందుకు, ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు 7 ప్లాటూన్ల అదనపు బలగాలను రంగంలోకి దింపనున్నట్లు తెలిపారు. పౌరుల భద్రత దృష్ట్యా నగరవ్యాప్తంగా దాదాపు 100 కీలక ప్రాంతాల్లో భారీ ఎత్తున డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ఉక్కుపాదం మోపేందుకు ట్రాఫిక్ విభాగం ప్రత్యేక కార్యాచరణను సిద్ధం చేసిందన్నారు. ట్రాఫిక్ డీసీపీ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 24 నుంచే నగరవ్యాప్తంగా ఆకస్మిక డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ప్రారంభమయ్యాయి. 31వ తేదీ వరకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయన్నారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం మద్యం మత్తులో వాహనాలు నడపడమేనని గుర్తించిన పోలీసులు.. ప్రమాదాల నివారణలో భాగంగా డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించనున్నారు. మద్యం సేవించి దొరికితే భారీ జరిమానాతో పాటు వాహనాల జప్తు, లైసెన్సుల రద్దు, జైలుకు పంపటం వంటి కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.నూతన సంవత్సర వేడుకలు జరుపుకునే ఈవెంట్ నిర్వాహకులు కూడా నిబంధనలను అతిక్రమించకూడదని పోలీసులు సూచించారు. నిర్ణీత సమయం కంటే మించి సంగీతం ప్లే చేయడం లేదా అసభ్యకరమైన ప్రదర్శనలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. టెక్నాలజీ ఆధారిత నిఘాను పెంచి సీసీటివి కెమెరాల ద్వారా ప్రతి మూలను పర్యవేక్షిస్తూ అల్లరి మూకలను అదుపులోకి తీసుకునేందుకు ప్రత్యేక బృందాలను కూడా మోహరించినట్లు వెల్లడించారు.

# బస్సుల్లో పురుషులకు ప్రత్యేక సీట్లు ఉన్నాయా..?



హైదరాబాద్: మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ టికెట్లు వచ్చాక ప్రయాణికుల రద్దీ పెరిగింది. అయితే, సీట్ల విషయంలో కండక్టర్లు, మహిళా ప్రయాణికుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. పురుషులకు ప్రత్యేక సీట్లు లేకున్నా.. కొందరు కండక్టర్లు మహిళలను ఇబ్బంది పెడుతున్నారు. ఐడీ కార్డుల విషయంలోనూ గందరగోళం నెలకొంది. ఈ సమస్యలపై ఆర్టీసీ అధికారులు స్పందించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ‘మహాలక్ష్మి’ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తర్వాత.. ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. అయితే ఇదే సమయంలో క్షేత్రస్థాయిలో ప్రయాణికులకు, కండక్టర్లకు మధ్య జరుగుతున్న వాగ్వాదాలు ప్రయాణాల్లో అసహనాన్ని పెంచుతున్నాయి. ముఖ్యంగా మహిళా ప్రయాణికుల పట్ల కొందరు కండక్టర్ల తీరు వివాదాస్పదంగా మారుతోంది. బస్సు వెనుక వైపు సీట్లు ఖాళీగా ఉన్నా.. అవి ‘పురుషుల సీట్లు’ అని, ఉచిత టికెట్లు కదా అని మహిళా ప్రయాణికులను కండక్టర్లు నిలువరించటం తీవ్ర చర్చకు దారితీసింది.వాస్తవానికి ఆర్టీసీ నిబంధనల ప్రకారం.. బస్సుల్లో పురుషులకు ప్రత్యేక రిజర్వేషన్ సీట్లు లేవు. ఆర్డినరీ బస్సులో 45, మెట్రో ఎక్స్‌ప్రెస్‌లో 41, ఎలక్ట్రిక్ బస్సులో 35 సీట్లు ఉంటే.. వాటిలో 40 శాతం సీట్లను మహిళలకు కేటాయించారు. మిగిలిన 60 శాతం సీట్లలో నిబంధనల ప్రకారం పురుషులు, మహిళలు ఎవరైనా కూర్చోవచ్చు. కానీ, క్షేత్రస్థాయిలో కొందరు కండక్టర్లు ఈ నిబంధనలను తప్పుగా అర్థం చేసుకుని, ఉద్దేశపూర్వకంగా మహిళా ప్రయాణికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రస్తుతం బస్సుల్లో 70 నుంచి 75 శాతం మంది మహిళలే ప్రయాణిస్తుండటంతో, సీట్ల కేటాయింపు విషయంలో నిత్యం గొడవలు జరుగుతున్నాయి.ఈ సమస్యలపై ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందిస్తూ.. బస్సుల్లో పురుషులకు ప్రత్యేక సీట్లు లేవని, 40 శాతం మహిళా సీట్లు పోను మిగిలిన వాటిలో ఎవరైనా కూర్చోవచ్చని స్పష్టం చేశారు. ఎవరైనా కండక్టర్లు మహిళలను సీట్ల నుంచి బలవంతంగా లేపినా లేదా దురుసుగా ప్రవర్తించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటే 040-69440000 లేదా 040-23450033 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు.ఇక టికెట్ల జారీ విషయంలోనూ గందరగోళం నెలకొంది. ఫోటో ఉన్న ప్రభుత్వ గుర్తింపు కార్డు ఏదైనా ఉచిత ప్రయాణానికి అనుమతించాలని ప్రభుత్వం చెబుతున్నా, కొందరు కండక్టర్లు కేవలం ఆధార్ కార్డు ఉంటేనే టికెట్లు ఇస్తామని పట్టుబడుతున్నారు. ఇటీవల ఓటరు కార్డు చూపించినా టికెట్ నిరాకరించిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. అంతేకాకుండా, టికెట్ తీసుకున్న గమ్యస్థానానికి ముందే దిగాలని ప్రయత్నిస్తే, తమ ఉద్యోగాలు పోతాయంటూ ప్రయాణికులను దిగనివ్వకుండా అడ్డుకోవడం వంటి వింత పోకడలు కూడా కనిపిస్తున్నాయి. ఇవన్నీ మహిళా ప్రయాణికులను తీవ్ర మానసిక ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం... వారికి చేయూత పెన్షన్లు నిలిపివేత..!



హైదరాబాద్: తెలంగాణలో సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సామాజిక భద్రతా పెన్షన్లలో అక్రమాలను అరికట్టేందుకు సోషల్ ఆడిట్ కఠినతరం చేయాలని ఆదేశించింది. పైలట్ ప్రాజెక్టులో 10 శాతం అనర్హులు పెన్షన్లు పొందుతున్నట్లు తేలింది. ఈ ఆడిట్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి.. అర్హులైన పేదలకే లబ్ధి చేకూర్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.తెలంగాణలో సంక్షేమ పథకాల అమలును మరింత పారదర్శకంగా మార్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ముఖ్యంగా సామాజిక భద్రతా పెన్షన్ల విషయంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టేందుకు సర్కారు నడుం బిగించింది. పేదలకు అందాల్సిన చేయూత పెన్షన్లు అనర్హుల పాలవుతున్నాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో.. ప్రభుత్వం సోషల్ ఆడిట్ ప్రక్రియను మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశించింది. క్షేత్రస్థాయిలో జరిగిన ప్రాథమిక విచారణలో వేలాది మంది అనర్హులు అక్రమ పద్ధతుల్లో లబ్ధి పొందుతున్నట్లు తేలడం సంచలనం సృష్టిస్తోంది.ఈ ఆడిట్ ప్రక్రియను శాస్త్రీయంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తొలుత నాలుగు జిల్లాలను ఎంపిక చేసి పైలట్ ప్రాజెక్టును చేపట్టింది. ఇందులో భాగంగా సుమారు 20 వేల మంది పెన్షనర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించగా.. విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. కేవలం ఈ శాంపిల్స్‌లోనే దాదాపు 2 వేల మంది అంటే 10 శాతం అనర్హులుగా తేలారు. వీరిలో ఐదేళ్ల క్రితమే మరణించిన వారి పేరుతో పెన్షన్లు తీసుకుంటున్న వారు, 50 ఏళ్లు కూడా నిండని యువకులు వృద్ధాప్య పెన్షన్లు పొందుతున్న వారు ఉండటం గమనార్హం. అంతేకాకుండా, ఎలాంటి శారీరక వైకల్యం లేకపోయినా నకిలీ సర్టిఫికెట్లతో దివ్యాంగ పెన్షన్లు పొందుతున్న ఉదంతాలు కూడా ఈ తనిఖీల్లో బయటపడ్డాయి.అనర్హుల జాబితాలో ఆర్థికంగా స్థితిమంతులు కూడా ఉండటం అధికారులను విస్మయానికి గురిచేస్తోంది. సొంతంగా కార్లు, ట్రాక్టర్లు ఉన్నవారు, ఆదాయపు పన్ను చెల్లించేవారు కూడా పేదల కోసం ఉద్దేశించిన ఈ సొమ్మును కాజేస్తున్నారు. ఈ అక్రమాల వల్ల నెలకు కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోంది. పైలట్ ప్రాజెక్టులో వచ్చిన ఫలితాల ఆధారంగా.. ప్రభుత్వం ఈ సోషల్ ఆడిట్‌ను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించాలని నిర్ణయించింది. గ్రామసభల ద్వారా స్థానికుల సమక్షంలో ఈ తనిఖీలు నిర్వహించి, నిజమైన పేదలకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వం భావిస్తోంది.సోషల్ ఆడిట్ పూర్తయిన తర్వాత అనర్హులుగా తేలిన వారందరినీ లబ్ధిదారుల జాబితా నుండి తొలగించడమే కాకుండా, ఇప్పటి వరకు వారు అక్రమంగా పొందిన సొమ్మును రికవరీ చేసే దిశగా కూడా ప్రభుత్వం ఆలోచిస్తోంది. అనర్హులను ఏరివేయడం ద్వారా మిగిలే నిధులను, కొత్తగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నిర్ణయంతో నిజమైన లబ్ధిదారులకు మేలు జరుగుతుందని, వ్యవస్థలో పారదర్శకత పెరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం.. రైతు భరోసాలో కీలక మార్పులు.. 10 లక్షల ఎకరాలకు కట్..!

హైదరాబాద్: తెలంగాణలో రైతు భరోసా పథకంపై రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పంటలు పండిస్తున్న భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందనుంది. దీనివల్ల సుమారు 10 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు కట్ అయ్యే అవకాశం ఉందంటున్నారు అధికారులు. సాగు చేసే రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూర్చడం, ప్రభుత్వంపై ఆర్థిక భారాన్ని తగ్గించడమే ఈ నిర్ణయం ముఖ్య ఉద్దేశ్యం అని తెలుస్తోంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు సంక్షేమం కోసం అనేక సంస్కరణలు అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. వీటిల్లో ఒకటి పెట్టుబడి సాయం. ఎకరాకి ఇంత అంటూ ఆర్థిక సాయం అందజేస్తున్నాయి ప్రభుత్వాలు. తెలంగాణలో రైతు భరోసా పేరుతో ఈ పథకం అమలవుతోంది. గతంలో రెండు సీజన్లకు కలిపి ఎకరాకు రూ.10 వేల ఆర్థిక సాయం చేస్తుండగా.. ఇప్పుడు అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్ ఎకరాకు రూ.12 వేలు సాయం అందిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. దీని వల్ల సుమారు 10 లక్షల ఎకరాలకు రైతు భరోసా నిధులు కట్ అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు.తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా పథకానికి సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. యాసంగి సీజన్‌కు సంబంధించి, రైతు భరోసా నిధుల విడుదలలో భాగంగా.. పంటలు వేసిన భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది. దీనివల్ల ఈ సంవత్సరం దాదాపు 10 లక్షల ఎకరాల భూములకు రైతు భరోసా అందకపోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నిర్ణయం వల్ల కేవలం సాగు చేసే రైతులకు మాత్రమే రైతు భరోసా పథకం ప్రయోజనం చేకూర్చడం, ప్రభుత్వ ఆర్థిక భారాన్ని తగ్గించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. తాజాగా నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ మేరకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు గాను రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టింది. మొదట్లో ఎకరాకు రూ.4 వేలు ఇచ్చారు. ఆ తర్వాత మరో వెయ్యి రూపాయలు పెంచి.. ఎకరాకు రూ.5 వేలు చొప్పున పెట్టుబడి సాయం అందించింది. అయితే, ఈ పథకం ద్వారా వ్యవసాయం చేయనివారు, బీడు భూములు, కొండలు, గుట్టలు ఉన్న భూములకు కూడా నిధులు అందుతున్నాయని



ఆరోపణలు వచ్చాయి. అనర్హులు కూడా లబ్ధి పొందుతున్నారని గుర్తించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, రైతు బంధును.. రైతు భరోసాగా మార్చి.. ఎకరాకు రూ.6 వేలకు పెంచింది. ఈ పథకంలో కూడా అనర్హులు లబ్ధి పొందుతున్నారని రేవంత్ ప్రభుత్వం గుర్తించింది. అందుకే, అర్హులైన రైతులకు, అంటే నిజంగా సాగు చేసే భూములకు మాత్రమే పెట్టుబడి సాయం అందించాలని నిర్ణయించింది.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో మాట్లాడుతూ..ఇకపై రైతు భరోసా నిధులను కేవలం సాగు చేసే భూమికే అందించాలని నిర్ణయించాము. సాగుకు అనుకూలంగా లేని భూములకు గతంలో ఇచ్చినట్లుగా పెట్టుబడి సాయం ఇవ్వడం సాధ్యం కాదు అని స్పష్టం చేశారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. సాగు చేసే రైతులకు మాత్రమే ప్రయోజనం చేకూరుతుంది.

# వానాకాలంలో కుండపోత వర్షాలు.. ఇప్పుడు రికార్డు చలి, ఎందుకలా.. ప్రకృతి పగబట్టిందా?



హైదరాబాద్: సంగారెడ్డి జిల్లాలో అసాధారణ వాతావరణ మార్పులు కలవరపెడుతున్నాయి. వర్షాకాలంలో కుండపోత వర్షాలతో అతలాకుతలమైన జిల్లా.. ఇప్పుడు రికార్డు స్థాయిలో అత్యల్ప ఉష్ణోగ్రతలతో గజగజలాడుతోంది. ఎత్తైన భౌగోళిక స్థానం, దట్టమైన అడవులు, జలాశయాలు ఈ విపరీత పరిస్థితులకు కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు.సంగారెడ్డి జిల్లాపై ప్రకృతి పగబట్టిందా..? ఎందుకీ అసాధారణ వాతావరణ మార్పులు..? ఈ ఏడాది వర్షాకాలంలో కుండపోత వర్షాలతో అతలాకుతలమైన జిల్లా.. ఇప్పుడు చలికాలం ప్రారంభం నుంచే గజగజలాడిపోతోంది. రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు ఈ జిల్లాలోనే నమోదవుతున్నాయి. రికార్డు స్థాయిలో 4, 5 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు రికార్డవుతున్నాయి. ఒకే జిల్లాలో ఇలా రెండు భిన్నమైన విపరీత వాతావరణ పరిస్థితులు తలెత్తడానికి బలమైన కారణాలు ఉన్నాయని నిపుణులు విశ్లేషిస్తున్నారు.సంగారెడ్డి జిల్లా భౌగోళికంగా దక్కన్ పీఠభూమిలో ఎత్తైన ప్రాంతంలో ఉంది. సముద్ర మట్టానికి ఇది సుమారు 500-600 మీటర్ల ఎత్తులో ఉండటం వల్ల ఇక్కడ వాతావరణం ఎప్పుడూ కాస్త భిన్నంగా ఉంటుందని చెబుతున్నారు. ఈ ఎత్తు కారణంగానే వర్షాకాలంలో మేఘాలు ఈ ప్రాంతాన్ని తాకినప్పుడు భారీ వర్షాలు కురుస్తాయి. ఈ ఏడాది బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనాలు నేరుగా జిల్లా మీదుగా ప్రయాణించడం, జిల్లాలోని వాగులు, వంకలు పొంగిపొర్లడంతో జనజీవనం స్తంభించిపోయింది. చాలా గ్రామాల్లో ఇండ్లు నీట మునిగాయి. రహదారులు పూర్తిగా కొట్టుకుపోయాయి.ఇక చలికాలం విషయానికి వస్తే.. సంగారెడ్డిలోని కోహిర్, న్యాల్‌కల్, జహీరాబాద్ వంటి ప్రాంతాలు దట్టమైన ఎర్ర నేలలు, అటవీ విస్తీర్ణాన్ని కలిగి ఉన్నాయి. ఇక్కడ మట్టి త్వరగా వేడిని కోల్పోయే గుణాన్ని కలిగి ఉంటుంది. శీతాకాలంలో ఆకాశం నిర్మలంగా ఉన్నప్పుడు.. రాత్రి వేళల్లో భూమిలోని వేడి అంతా పైకి ఆవిరై వెళ్ళిపోతుంది. దీనివల్ల తెల్లవారుజామున ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు (5 నుంచి 7 డిగ్రీలు) పడిపోతున్నాయి. జిల్లాలో ఉన్న మంజీరా, సింగూరు వంటి భారీ జలాశయాల వల్ల గాలిలో తేమ శాతం పెరిగి, దట్టమైన పొగమంచుకు దారితీస్తోంది. ఇది చలి తీవ్రతను మరింత రెట్టింపు చేస్తోందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు.మరోవైపు ఉత్తర భారతదేశం నుంచి వచ్చే శీతల గాలులు తెలంగాణలోకి ప్రవేశించేటప్పుడు మొదట తాకే జిల్లాల్లో సంగారెడ్డి ఒకటి. చుట్టుపక్కల విస్తారంగా ఉన్న చెట్లు, పచ్చదనం పగటిపూట కూడా సూర్యరశ్మి నేరుగా భూమిని తాకకుండా అడ్డుకోవడంతో పగటి ఉష్ణోగ్రతలు కూడా తక్కువగానే ఉంటున్నాయి. ఇలా వర్షాకాలంలో జల దిగ్బంధనం, చలికాలంలో మంచు విలయం సంగారెడ్డి వాసులను అల్లాడిస్తున్నాయి. ఈ వాతావరణ మార్పులు భవిష్యత్తులో మరిన్ని సవాళ్లను విసిరే అవకాశం ఉందని వాతావరణశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. జిల్లా యంత్రాంగం దీనిపై దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNLISAM

## హృదయవిదారక ఘటన.. రోడ్డు పక్కన కుప్పలుగా కోతుల కళేబరాలు.. చంపి ఇక్కడ పడేశారా?



కడప : జిల్లా పోరుమామిళ్లలో దారుణం చోటుచేసుకుంది. టేకూరుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలో 21 వానరాలను విద్యుత్ షాక్‌తో చంపి, వాహనంలో తరలించి రోడ్డు పక్కన పడేసిన ఘటన కలకలం రేపింది. స్థానికులు వానరాలకు అంత్యక్రియలు నిర్వహించి, అయితే అటవీశాఖ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోవైపు కడప జిల్లా ప్రొద్దుటూరు శివాలయంలో దేవతామూర్తుల ఆభరణాల తనిఖీలో భారీ తేడాలు బయటపడ్డాయి.కడప జిల్లాలో దారుణం జరిగింది. పోరుమామిళ్ల మండలం టేకూరుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టు సమీపంలో మంగళవారం సాయంత్రం వానరాలను చంపి, వాహనంలో తీసుకొచ్చి రోడ్డు పక్కన పడేసి వెళ్లడం కలకలం రేపింది. పశువులను మేపడానికి వెళ్లిన కాపర్లు రోడ్డు పక్కన 21 వానరాలు చనిపోయి ఉండటాన్ని గమనించారు. వెంటనే వారు పోరుమామిళ్ల అటవీశాఖ అధికారులకు ఫోన్ చేసి ఈ విషయం చెప్పారు. ఈ ఘటనపై బాధ్యులను గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ హృదయవిదారక ఘటన స్థానికంగా కలకలం రేపింది.కప్పలపల్లి సమీపంలో రహదారిపై వానరాల కళేబరాలు కనిపించాయి. స్థానికులు వానరాల కళేబరాలను పరిశీలించినప్పుడు, అవి విద్యుత్ షాక్‌తో చనిపోయినట్లుగా కనిపించాయి. అయితే, అవి అక్కడే చనిపోలేదని, ఎవరో ఆటోలో తెచ్చి రహదారిపై పడేసి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటన టేకూరుపేట ఫారెస్ట్ చెక్‌పోస్టుకు సమీపంలోనే జరిగింది. ఈ ఘటనపై స్పందించిన కప్పలపల్లి యువకులు, చనిపోయిన వానరాల కళేబరాలకు పూజలు చేశారు. అనంతరం, జేసీబీ సహాయంతో ఒక గుంత తీసి, వాటిని గౌరవంగా పూడ్చివేశారు. అటవీ శాఖ అధికారులు ఈ విషయం తెలిసినా సంఘటనా స్థలానికి రాకపోవడంపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రొద్దుటూరు శివాలయంలో దేవతామూర్తుల బంగారు, వెండి ఆభరణాల తనిఖీలో అధికారులు చేతివాటం బయపడింది. సోమ, మంగళవారాల్లో జరిగిన ఈ తనిఖీలో 28.300 గ్రాముల బంగారం, 264.900 గ్రాముల వెండి ఆభరణాలు కనిపించలేదని దేవాదాయశాఖ రాయలసీమ జోనల్ బంగారు ఆభరణాల తనిఖీ అధికారి పాండురంగారెడ్డి, ఈవో వెంకటసుబ్బయ్య తెలిపారు. ఈ ఆభరణాల లెక్కల్లో తేడాలు, హుండీలో భక్తులు వేసిన వస్తువులకు రశీదులు లేకపోవడం వంటి విషయాలు బయటపడ్డాయి. ఈ వ్యవహారంలో అప్పటి ఈవో శంకరబాలాజీ, విశ్రాంత ఈవో రామచంద్రాచార్యులు ఇద్దరూ బాధ్యులేనని తేలింది. ఈ ఘటనపై 15 రోజుల్లోగా స్పష్టత రాకపోతే బాధ్యులపై పోలీసు కేసు నమోదు చేయాలని ఈవో వెంకటసుబ్బయ్యను ఆదేశించినట్లు పాండురంగారెడ్డి తెలిపారు.

## ఏపీలో రైలు ప్రయాణికులకు ఎగిరి గంతేసే వార్త.. ఆ రెండు ఎక్స్‌ప్రెస్ రైళ్లు అక్కడా ఆగుతాయి



అమరావతి : కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో విశాఖపట్నం-కడప తిరుమల, విశాఖపట్నం-మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కొత్తగా హాల్ట్ మంజూరు చేశారు. ఎంపీ పురందేశ్వరి ఈ రైళ్లను ప్రారంభించి, భవిష్యత్తులో మరిన్ని రైళ్లకు హాల్ట్ కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రూ.30 కోట్లతో అమృత్ భారత్ పథకం కింద అభివృద్ధి చేయనున్నారని ఎంపీ పురందేశ్వరి తెలిపారు. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని స్టేషన్ అభివృద్ధి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. కొవ్వూరు రైల్వే స్టేషన్‌ను రూ.30 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అమృత్ భారత్ పథకంలో భాగంగా ఈ అభివృద్ధి పనులు చేపడతారని తెలిపారు. విశాఖపట్నం - కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ (18521/18522), విశాఖపట్నం - మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రైళ్ల (17219/17220)కు కొవ్వూరులో కొత్తగా హాల్ట్ (స్టాప్) ఇచ్చారు. ఎంపీ పురందేశ్వరి విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలును కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గతంలో కరోనా సమయంలో కొవ్వూరులో ఆగే రైళ్లను రద్దు చేశారు. కొవ్వూరు పరిసర ప్రాంతాల ప్రజల విజ్ఞప్తి మేరకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి విన్నవించగా.. ఈ రెండు రైళ్లకు హాల్ట్ కల్పించారని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని రైళ్లకు హాల్ట్ కల్పించేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుపరిపాలన అందిస్తున్నాయన్నారు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి. జిల్లాలో రవాణా మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. కొవ్వూరు ప్రజలు రైళ్ల విషయంలో పడుతున్న ఇబ్బందులను ఎంపీ పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా.. నాలుగు రైళ్లు ఆగేలా చూస్తామని హామీ ఇచ్చారని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు. అందులో భాగంగా ముందుగా తిరుమల, మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌లకు హాల్ట్ ఇవ్వడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఇక నుంచి తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో విశాఖపట్నం-కడప తిరుమల ఎక్స్‌ప్రెస్ రైలు (నంబర్ 18521/18522), మచిలీపట్నం -విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్ (నంబర్ 17219/17220) రైళ్లు ఆగనున్నాయి. ' కొవ్వూరు రైల్వే స్టేషన్ లో ఈ రోజు నుండి విశాఖపట్నం %-% కడప (తిరుమల ఎక్స్‌ప్రెస్), విశాఖపట్నం %-% మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్ రెండు రైళ్లకు రైల్వే శాఖ నిలుపుదల (హాల్టింగ్) మంజూరు చేయబడిన సందర్భంగా, "తిరుమల ఎక్స్‌ప్రెస్"కు కొవ్వూరు రైల్వే స్టేషన్‌లో స్వాగతం పలికి, జెండా ఊపి రైలును ప్రారంభించడం జరిగింది. రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకొని 17 కోట్ల రూపాయలతో కొవ్వూరు రైల్వే స్టేషన్ అభివృద్ధి పరచడం జరుగుతుంది.ఈ రెండు రైళ్ల నిలుపుదల వల్ల కొవ్వూరు పరిసర ప్రాంతాల నుంచి ప్రయాణించే అనేక మంది ప్రయాణికులకు, వ్యాపారులకు, అలాగే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనార్థం వెళ్లే భక్తులకు ఎంతో సౌకర్యం మరియు ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు గారు,రుడా చైర్మన్ శ్రీ బొడ్డు వెంకటరమణ చౌదరి గారు, రైల్వే అధికారులు మరియు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు' అంటూ ఎంపీ పురందేశ్వరి తెలిపారు.

## ఏపీలో ఆ ఉద్యోగులకు గుడ్‌న్యూస్.. అకౌంట్‌లలోకి డబ్బులు జమ



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్లకు రూ.15.75 కోట్ల గౌరవ వేతనాలు విడుదల చేసింది. ఈ మేరకు వారి అకౌంట్‌లలో జీతం డబ్బుల్ని విడుదల చేస్తున్నారు. పెండింగ్ జీతాలు విడుదల చేయడంపై లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేశారు. అలాగే, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉంది. మరోవైపు, గ్రామాల్లో కొత్త పథకాలపై అవగాహన కల్పించడానికి గ్రామసభలు నిర్వహించనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెస్ట్ లెక్చరర్లకు గౌరవ వేతనాలను విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వం రూ.15.75 కోట్లు విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్లకు గౌరవ వేతనాలకు సంబంధించి ఈ నిధులు విడుదలయ్యాయి. 2024-25 బకాయిలతో పాటు ఈ ఏడాది డిసెంబరు వరకు గౌరవ వేతనాల కోసం ఈ నిధులను విడుదల చేసింది ప్రభుత్వం. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో గెస్ట్ లెక్చరర్లు పనిచేస్తున్నవారు.. వారికి జీతాలు బకాయిలు ఉన్నాయి.. ఇప్పుడు వాటిని విడుదల చేశారు. ఈ డబ్బుల్ని వారి అకౌంట్‌లలోకి జమ చేస్తున్నారు. పెండింగ్ జీతాలు క్లియర్ చేయడంతో గెస్ట్ లెక్చరర్లు ఆనందం వ్యక్తం చేశారు.. ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే విషయంపై సానుకూలంగా ఉన్నారని మంత్రి పార్థసారథి తెలిపారు. సోషల్ మీడియా, యూట్యూబర్లకు కూడా అక్రిడేషన్లు ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. ఈ అంశంపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. ఇళ్ల స్థలాల అంశంపై త్వరలోనే ఓ క్లారిటీకి వస్తామన్నారు.ఈ నెల 26న రాష్ట్రవ్యాప్తంగా అన్ని పంచాయతీల్లో గ్రామసభలు జరగనున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో వచ్చిన వికసిత భారత్-గ్యారంటీ ఫర్ రోజ్, ఆజీవికా మిషన్‌పై ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ముఖ్య ఉద్దేశ్యం. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ మేరకు రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ గ్రామసభల్లో, కార్మికులకు మరియు ప్రజలకు కొత్త పథకాలలోని ముఖ్యమైన నిబంధనలు, వారి చట్టబద్ధ హక్కుల గురించి వివరిస్తారు. ఈ చర్చల ద్వారా ప్రజలకు తమ హక్కులపై అవగాహన పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి రాష్ట్రాలకు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించింది. ఈ గ్రామసభలు ప్రజలకు కొత్త పథకాల గురించి పూర్తి సమాచారం అందించడానికి ఒక మంచి అవకాశం.

## ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుక.. కొత్తగా మరో 70 అన్న క్యాంటీన్లు, పూర్తి వివరాలివే



అమరావతి : సంక్రాంతికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో 70 అన్న క్యాంటీన్లు త్వరలో ప్రారంభం కానున్నాయి. పట్టణాల్లో విజయవంతమైన ఈ పథకాన్ని ఇప్పుడు గ్రామాలకు విస్తరిస్తున్నారు. తక్కువ ధరకే రుచికరమైన భోజనం అందించే ఈ క్యాంటీన్లు పేదల ఆకలి తీర్చనున్నాయి. ఇప్పటికే లక్షలాది మందికి ఈ పథకం అండగా నిలిచింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామీణ ప్రజలకు శుభవార్త అందించింది. నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అన్న క్యాంటీన్లు ఏర్పాటు కాబోతున్నాయి. మొత్తం 70 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించడానికి కసరత్తు చేస్తున్నారు. జనవరి 10లోగా నిర్మాణ పనులు పూర్తి చేసి.. జనవరి 13 నుంచి 15 మధ్య ఈ క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా నగరాలు, పట్టణ ప్రాంతాల్లో అన్న క్యాంటీన్లు విజయవంతం అయ్యాయి.. ప్రజల నుంచి ఆదరణ వస్తోంది. అందుకే గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లను విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.గ్రామీణ ప్రాంతాల్లోనూ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలు చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కొత్తగా మొత్తం 70 క్యాంటీన్లను మంజూరు చేసింది. ప్రస్తుతం పట్టణాల్లో 205 అన్న క్యాంటీన్లు నడుస్తున్నాయి.. వీటిలో రోజుకు మూడు పూటలా కలిపి 2 లక్షల మందికి పైగా ప్రజలు తక్కువ ధరకే భోజనం చేస్తున్నారు. ఉదయం, రాత్రి టిఫిన్, మధ్యాహ్నం భోజనం అందిస్తున్నారు. ఒక్కో పూటకు కేవలం రూ.5కే రుచికరమైన ఫుడ్ అందిస్తున్నారు. ఈ పథకం గ్రామీణ ప్రజలకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసిన 205 అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నారు. ఇప్పటివరకు 7.20 కోట్ల మందికి పైగా ప్రజలు ఈ క్యాంటీన్లలో భోజనం చేశారు. ఇందులో మధ్యాహ్న భోజనం చేసిన వారి సంఖ్య 3.16 కోట్లు. ఉదయం అల్పాహారం 2.62 కోట్ల మంది, రాత్రి భోజనం 1.42 కోట్ల మంది తీసుకున్నారు. ఈ క్యాంటీన్లలో విశాఖపట్నం, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల నుండి అత్యధిక సంఖ్యలో పేదలు వస్తున్నారని అధికారులు తెలిపారు. ఈ జిల్లాల్లోని క్యాంటీన్లలో రద్దీ ఎక్కువగా ఉంటోంది. పేదల ఆకలి తీర్చడమే ఈ క్యాంటీన్ల ముఖ్య ఉద్దేశ్యం. తక్కువ ధరకే నాణ్యమైన ఆహారాన్ని అందించడం ద్వారా ఎంతో మందికి అండగా నిలుస్తున్నాయి. ఇప్పుడు గ్రామాల్లో కూడా అన్న క్యాంటీన్లను ప్రారంభించనున్నారు.జిల్లాల వారీగా చూస్తే.. చిత్తూరు 7, గుంటూరు 5, శ్రీకాకుళం జిల్లా 5, తూర్పుగోదావరి 4, ఏలూరు 4, ప్రకాశం 4, కర్నూలు 4, విజయనగరం 3, అనంతపురం 3, అల్లూరి సీతారామరాజు 3, అనకాపల్లి 3, బీఆర్ అంబేద్కర్ కోనసీమ 3, పశ్చిమ గోదావరి 3, కృష్ణా 3, నెల్లూరు 3, అన్నమయ్య 3, కాకినాడ 2, తిరుపతి 2, పార్వతీపురం మన్యం 1, పల్నాడు 1, ఎన్టీఆర్ 1, శ్రీసత్యసాయి 1, నంద్యాల 1, కడప 1 క్యాంటీన్లను ఏర్పాటు చేయనున్నారు.

## ఏపీలో ఈ నాలుగు నగరాలకు మహర్దశ.. ఈ నాలుగు చోట్ల కొత్తగా పవర్ ప్లాంట్లు, కీలక ప్రకటన



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యకు చెక్ పెట్టేస్తోంది! రాష్ట్రంలో కొత్తగా నాలుగు చోట్ల చెత్త నుంచి కరెంటు ఉత్పత్తి చేసే ప్లాంట్లు రానున్నాయి. విశాఖ, గుంటూరు తర్వాత ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ ప్లాంట్లు కొలువుదీరనున్నాయి. దీనితో పర్యావరణానికి మేలుతో పాటు, విద్యుత్ అవసరాలు తీరనున్నాయి. ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఘన వ్యర్థాల సమస్యను పరిష్కరించడానికి కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొత్తగా చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసేలా నాలుగు ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందం చేసుకున్నారు. అమరావతిలోని సచివాలయంలో మంత్రి నారాయణ, ముఖ్యకార్యదర్శి సురేష్ కుమార్ సమక్షంలో ఈ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందంపై డిస్కంల అధికారులు, ప్లాంట్ల నిర్వాహకులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం కొత్తగా ఏర్పాటుచేస్తున్న నాలుగు ఘన వ్యర్థాల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల నుంచి వచ్చే కరెంటును డిస్కంలు కొనుగోలు చేస్తాయి. దీనివల్ల రాష్ట్రంలో వ్యర్థాల నిర్వహణతో పాటు విద్యుత్ ఉత్పత్తి కూడా పెరుగుతుంది.ప్రస్తుతం విశాఖపట్నం, గుంటూరులలో ఇప్పటికే ఇలాంటి ప్లాంట్లు పనిచేస్తున్నాయి. ఇప్పుడు నెల్లూరు, కాకినాడ, కడప, కర్నూలు జిల్లాల్లో కొత్త ప్లాంట్లు రానున్నాయి. ఈ ప్లాంట్లు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మిస్తున్నారు. ఈ కొత్త ప్లాంట్లు పూర్తయితే, రాష్ట్రంలో రోజుకు 7వేల టన్నుల ఘన వ్యర్థాలను విద్యుత్తుగా మార్చవచ్చు. ఇది పర్యావరణానికి మేలు చేయడంతో పాటు, విద్యుత్ అవసరాలను తీర్చడంలో కూడా సహాయపడుతుంది. వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం అనేది ఒక ఆధునిక పద్ధతి. దీనివల్ల చెత్తను పారవేయడం సులభం అవుతుంది. అలాగే, కరెంటు కూడా ఉత్పత్తి అవుతుంది. ఈ ప్రక్రియలో, వ్యర్థాలను కాల్చి లేదా ఇతర పద్ధతుల ద్వారా వేడి చేసి, ఆ వేడితో టర్బైన్లను తిప్పి విద్యుత్తును ఉత్పత్తి చేస్తారు. 'వ్యర్థాల నుంచి విద్యుత్తు ఉత్పత్తి చేయడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు, రాష్ట్రానికి అదనపు ఆదాయాన్ని కూడా సమకూర్చవచ్చు' అన్నారు మంత్రి నారాయణ.'ఈ ప్రాజెక్టులు సకాలంలో పూర్తయ్యేలా చూస్తాం.. డిస్కంలు, ప్లాంట్ల నిర్వాహకులు సమన్వయంతో పనిచేయాలి' అన్నారు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్.రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు కానున్న నాలుగు కొత్త ప్లాంట్లకు అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం కేటాయిస్తుందని మంత్రి నారాయణ తెలిపారు. ప్రైవేట్ సంస్థలు ఒక్కో ప్లాంట్ ఏర్పాటుకు రూ.350 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు పెట్టుబడులు పెడుతున్నాయన్నారు. ఈ ప్లాంట్లలో ఉత్పత్తి అయ్యే విద్యుత్తును డిస్కంలకు సరఫరా చేయడానికి ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల నుంచి వచ్చే 7,500 టన్నుల వ్యర్థాలలో 7,000 టన్నులు ఈ ప్లాంట్లకు వెళ్తాయన్నారు. మిగిలిన 500 టన్నుల వ్యర్థాల నిర్వహణకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నామన్నారు. ఈ ప్లాంట్ల నిర్మాణం వచ్చే రెండేళ్లలో పూర్తవుతుందని.. మార్కెట్ వ్యర్థాల నిర్వహణకు ఏడు ప్లాంట్లు, విశాఖ, విజయవాడ, తిరుపతిలో మూడు ఈ-వేస్ట్ ప్లాంట్లు, మరో మూడుచోట్ల చికెన్ వేస్ట్ ప్లాంట్ల ఏర్పాటుకు టెండర్లు పిలుస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.ఈ కొత్త విద్యుత్ ప్లాంట్లు వ్యర్థాల నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తాయి. దీనివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుంది. ప్రైవేట్ సంస్థలు పెట్టుబడులు పెట్టడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక భారం తగ్గుతుంది. ఈ ప్లాంట్లు పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ కొరత తీరడంతో పాటు, వ్యర్థాల నిర్వహణ సమస్య కూడా పరిష్కారం అవుతుంది. ఈ-వేస్ట్ ప్లాంట్లు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయడానికి ఉపయోగపడతాయి. చికెన్ వేస్ట్ ప్లాంట్లు మాంసం వ్యర్థాలను ఉపయోగించుకుంటాయి. ఈ విధంగా, రాష్ట్రం వ్యర్థాల నిర్వహణలో ఒక ముందడుగు వేస్తోంది.

# ఐదుసార్లు నువ్వే సీఎం-నేను చూడాలి-పవన్ తో నాగేశ్వరమ్మ భావోద్వేగం..!



అమరావతి :జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇవాళ మంగళగిరి నియోజకవర్గంలోని ఇప్పటం గ్రామానికి వెళ్లారు. గతంలో విపక్షంలో ఉండగా.. ఇక్కడ జనసేన కార్యకర్తల ఇళ్లను రోడ్డు విస్తరణ పేరుతో కూల్చేయడంతో అప్పట్లో వెళ్లి ధైర్యం చెప్పిన పవన్.. మళ్లీ వస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఇవాళ ఇప్పటం గ్రామానికి వెళ్లిన పవన్ స్థానికంగా వృద్ధురాలు ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ ఎమోషనల్ దృశ్యాలు కనిపించాయి.గతంలో వైసీపీ హయాంలో ఇప్పటం గ్రామంలో రోడ్డు విస్తరణ పేరుతో స్థానిక జనసేన కార్యకర్తల ఇళ్ల ప్రహరీలను కూల్చేసారు. దీంతో పవన్ అక్కడికి వెళ్లి వారికి ధైర్యం చెప్పారు. అలాగే ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలి ఇల్లు కూడా దెబ్బతినడంతో ఆ తర్వాత ఆమె కొత్త ఇల్లు కట్టుకుంది. దీంతో ఆమె ఇంటికి వస్తానని పవన్ హామీ ఇచ్చారు. ఇన్నాళ్లకు పవన్ అక్కడికి వెళ్లారు. దీంతో ఇండ్ల నాగేశ్వరమ్మ పవన్ ను హత్తుకుని తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు.పవన్ కళ్యాణ్ తో నువ్వు ఐదు సార్లు సీఎం కావాలి.. అది నేను చూడాలి అంటూ ఇండ్ల నాగేశ్వరమ్మ కోరారు. అనంతరం ఇండ్ల నాగేశ్వరమ్మకు పవన్ కళ్యాణ్ పాదాభివందనం చేశారు. అలాగే నాగేశ్వరమ్మకు రూ.50 వేలు, మనవడికి రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఇండ్ల నాగేశ్వరమ్మను పవన్ కలిసేందుకు రావడంతో గ్రామం అంతా అక్కడికి తరలివచ్చింది. పవన్ ను చూసేందుకు గ్రామస్థులు ఎగబడ్డారు. గతానికీ, ఇప్పటికీ మారిన పరిస్థితులు, కూటమి సర్కార్ లో తమ పరిస్థితి ఎలా ఉందన్న విషయాలను పవన్ తో వారు పంచుకున్నారు. దీంతో పవన్ కూడా వారు చెప్పిన విషయాన్ని సావధానంగా విన్నారు.

# వంద కోట్ల అవినీతి తిమింగలం.. ఏసీబీకి చిక్కిందిలా!



తెలంగాణలో మరో అవినీతి తిమింగలం ఏసీబీ వలకు చిక్కింది. మహబూబ్‌నగర్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ మూడ్ కిషన్ నాయక్ నివాసాల్లో జరిపిన సోదాల్లో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నెలకు దాదాపు రూ.1.25 లక్షల జీతం తీసుకునే ఒక అధికారి, తన సర్వీసులో కోట్ల రూపాయల ఆస్తులను ఎలా కూడబెట్టారనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏసీబీ అధికారులు కిషన్ నాయక్ నివాసంతో పాటు ఆయన బంధువులు, సన్నిహితులకు చెందిన 12 ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో పత్రాల ప్రకారం సుమారు రూ. 12.72 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. అయితే వీటి బహిరంగ మార్కెట్ విలువ రూ. 100 కోట్ల పైమాటే ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.సోదాల్లో బయటపడిన ఆస్తుల వివరాలు చూస్తే ఎవరైనా షాక్ అవ్వాల్సిందే. సంగారెడ్డి జిల్లాలో 31 ఎకరాల వ్యవసాయ భూమి, నిజామాబాద్ మున్సిపల్ పరిధిలో 10 ఎకరాల కమర్షియల్ ల్యాండ్, నిజామాబాద్‌లోని 'లహరి ఇంటర్నేషనల్ హోటల్'లో 50 శాతం వాటా, 3000 గజాల భారీ ఫర్నిచర్ షోరూమ్ స్థలం ఉన్నట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది. సుమారు 1.004 కిలోల బంగారు ఆభరణాలు, బ్యాంకు ఖాతాల్లో రూ. 1.37 కోట్ల నగదు లభ్యమయ్యాయి. నిజామాబాద్ అశోక టౌన్‌షిప్‌లో రెండు ఫ్లాట్లు, సంగారెడ్డిలో ఒక పాలిహౌస్ ఉన్నట్లు తేలింది. ఇన్నోవా క్రిస్టా, హోండా సిటీ వంటి ఖరీదైన కార్లు ఉన్నట్లు తేలింది.ప్రభుత్వ సర్వీసులో ఉంటూనే హోటళ్లు, షోరూమ్‌లు నిర్వహిస్తూ ఒక 'షాడో సామ్రాజ్యాన్ని' నిర్మించినట్లు కిషన్ నాయక్‌పై ఆరోపణలు ఉన్నాయి. అవినీతి నిరోధక చట్టం సెక్షన్ 13(1)(%ఎ%), 13(2) కింద ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఆస్తుల వెనుక ఉన్న అసలైన బినామీలు ఎవరు అనే కోణంలో ఏసీబీ దర్యాప్తు కొనసాగుతోంది.1994లో అసిస్టెంట్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా రవాణాశాఖలో అడుగుపెట్టిన మూడ్ కిషన్ నాయక్‌పై మొదటి నుంచే ఆరోపణలున్నాయి. బోధన్‌లో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా, మద్నూర్‌లో చెక్ పోస్ట్ పర్యవేక్షణ బాధ్యతలు నిర్వర్తించారు. నిజామాబాద్‌లోనూ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేశారు. అనంతరం మేడ్చల్, మెహిదీపట్నం ఆర్టీవీగా పని చేసి ప్రమోషన్ పొందిన కిషన్ నాయక్ ఏడాది క్రితమే మహబూబ్‌నగర్ డిప్యూటీ కమిషనర్‌గా వెళ్లారు. ఆయన మొదట్నుంచే ఆస్తులను కూడబెట్టినట్లు బహిర్గతమైంది.

# నర్సింగ్ హోంలో భారీ పేలుడు.. ముగ్గురు మృతి, పలువురు పరిస్థితి విషమం!

అమరావతి :అమెరికాలోని పెన్సిల్వేనియా రాష్ట్రంలో ఘోర విషాదం చోటుచేసుకుంది. బ్రిస్టల్ టౌన్‌షిప్‌లోని సిల్వర్ లేక్ నర్సింహ్ హోంలో మంగళవారం భారీ పేలుడు సంభవించింది. ఈ ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే.. భవనంలోని ఓ భాగం కుప్పకూలిపోవడమే కాకుండా భారీగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.ఈ భీకర పేలుడులో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. మృతులలో ఇద్దరు నర్సింగ్ హోమ్‌లో నివసిస్తున్న వృద్ధులు కాగా.. మరొకరు అక్కడే పనిచేస్తున్న సిబ్బంది అని అధికారులు ధ్రువీకరించారు. పేలుడు ధాటికి 20 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. బాధితులను వెంటనే సమీపంలోని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన సమయంలో నర్సింగ్ హోంలో దాదాపు 158 మంది వృద్ధులు ఉన్నారు. ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో భవనం లోపల గ్యాస్ వాసన దట్టంగా వ్యాపించింది. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని గంటల తరబడి శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. గ్యాస్ వాసన వస్తున్నప్పటికీ.. ప్రాణాలకు తెగించి లోపల చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. ప్రాథమిక విచారణ ప్రకారం.. గ్యాస్ లీక్ కావడం వల్లే ఈ భారీ పేలుడు సంభవించి ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. పెన్సిల్వేనియా పబ్లిక్ యుటిలిటీ కమిషన్ ఈ ఘటనపై సమగ్ర విచారణకు ఆదేశించింది.ప్రమాదం తర్వాత నర్సింగ్ హోమ్ పరిసర ప్రాంతాలను ఖాళీ చేయించారు. ఆస్పత్రి భవనం ఒక భాగం పూర్తిగా ధ్వంసం



కావడంతో అధికారులు దానిని అత్యంత విధ్వంసకర ప్రమా దంగా అభివర్ణించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి వందలాది మంది వృద్ధులను రక్షించగలిగారు.

# దానం నాగేందర్ రాజీనామా -హైకమాండ్ కీలక హామీ...!?



హైదరాబాద్: తెలంగాణలో మరో ఉప ఎన్నికకు రంగం సిద్ధం అవుతోంది. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ కు దగ్గరైన ఎమ్మెల్యే దానం నాగేందర్ కీలక ప్రకటన చేసారు. ఇప్పటికే జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో కాంగ్రెస్ విజయం సాధించింది. తాజాగా కాంగ్రెస్ అధినేతను కలిసిన దానం నాగేందర్ కు కీలక హామీ దక్కినట్లు తెలుస్తోంది. గ్రేటర్ ఎన్నికల పైన ఫోకస్ చేసిన సీఎం రేవంత్ మరో ఉప ఎన్నిక విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. దీంతో.. ఇప్పుడు దానం నిర్ణయం రాజకీయంగా సంచలనంగా మారుతోంది.హైదరాబాద్ కేంద్రంగా మరో ఉప ఎన్నిక ఖాయంగా కనిపిస్తోంది. 2023 ఎన్నికల్లో ఖైరతాబాద్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసారు. దానం పైన అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ స్పీకర్ కు ఫిర్యాదు చేసింది. స్పీకర్ ఈ మేరకు నోటీసులు జారీ చేసారు. కాగా.. దానం తనకు సమయం కావాలని దానం తాజాగా స్పీకర్ కు లేఖ రాసారు.ఇప్పటి వరకు నోటీసులకు సమాధానం ఇవ్వలేదు. కాగా.. ఢిల్లీలో కాంగ్రెస్ అధినాయకత్వంతో దానం భేటీ అయ్యారు. తాను రాజీనామాకు సిద్దమని స్పష్టం చేసారు. ఈ సమయంలోనే దానంకు ప్రభుత్వంలో ప్రాధాన్యత పైన పార్టీ నుంచి హామీ వచ్చినట్లు తెలుస్తోంది. ఉప ఎన్నికలో పోటీ చేయటం తనకు కొత్త కాదని.. గెలిచే సత్తా తనకు ఉందని దానం చెప్పినట్లు సమాచారం.అయితే, దానం రాజీనామా పైన రేవంత్ వ్యూహాలకు అనుగుణంగా నిర్ణయం ఉండాలని హైకమాండ్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఇక.. ఇప్పుడు దానం నాగేందర్ కీలక వ్యాఖ్యలు చేసారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తనకు తెలియదని చెప్పిన దానం.. తాను మాత్రం మాత్రం కాంగ్రెస్ లోనే ఉన్నట్లు స్పష్టం చేసారు. అనర్హత పిటీషన్ పై స్పీకర్ విచారణ జరుగుతున్న సమయంలో దానం వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.కాగా.. గ్రేటర్ పరిధిలో ఎంఐఎంతో కలిసి కాంగ్రెస్ గెలుపు కోసం మూడు వందల వార్డుల్లో పని చేస్తానని దానం ప్రకటించారు. దీని ద్వారా దానం బీఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి.. ఇక కాంగ్రెస్ కోసం నేరుగా పని చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అయితే, గ్రేటర్ ఎన్నికల తరువాతనే ఖైరతాబాద్ ఉప ఎన్నిక ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. దీంతో.. ఇప్పుడు దానం పైన స్పీకర్ నిర్ణయం ఏంటి.. ముఖ్యమంత్రి ఇక దానం కు రాజీనామా పైన ఎలాంటి సూచనలు చేస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది.

# పశువుల్లా కుక్కేస్తారా ? కోర్టుకీడుస్తా..! ఇండిగోకు నరేష్ వార్నింగ్..!

హైదరాబాద్: దేశంలోనే టాప్ ఎయిర్ లైన్స్ పై పేరు తెచ్చుకుని, తాజాగా సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఇండిగో విమానయాన సంస్థ తాజాగా టాలీవుడ్ సీనియర్ నటుడు నరేష్ కు షాకిచ్చింది. ఇండిగో విమానం ఎక్కేందుకు ఎయిర్ పోర్టు నుంచి ఏర్పాటు చేసే బస్సుల్లో విపరీతంగా ప్రయాణికుల్ని కుక్కేయడంపై నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎక్కిన ఇలాంటి ఓ బస్సులో ప్రయాణికుల్ని భారీగా కుక్కేసి తీసుకెళ్లడంపై మండిపడుతూ ఓ ట్వీట్ చేశారు.ఇండిగో ఎయిర్ లైన్స్ విమానంలో ప్రయాణించేందుకు టికెట్ బుక్ చేసుకున్న నరేష్ కు ఎయిర్ పోర్టు నుంచి ఏర్పాటు చేసిన బస్సులో సీటు దొరికింది. అయితే ఒకేసారి ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో రావడంతో సదరు బస్సులో వారందరినీ ఎక్కించేశారు. దీంతో నరేష్ తీవ్ర అసౌకర్యానికి గురైనట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇండిగో సిబ్బందితో నటుడు నరేష్ గొడవ కూడా పడ్డారు. అయినా వారు స్పందించకపోవడంతో అక్కడి ఫొటోలు తీసుకుని ట్వీట్ పెట్టారు.ఇందులో ఎయిర్‌లైన్స్ బస్సు టార్చర్ ఛాంబర్‌లు ఎయిర్‌లైన్ గుత్తాధిపత్యాన్ని గుర్తుచేస్తాయని నరేష్ తెలిపారు. మీరు మమ్మల్ని లారీలో పశువులలాగా (సామర్థ్యానికి రెండు రెట్లు) సీనియర్ సిటిజన్లతో ఎక్కించారన్నారు. కొంతమంది వీల్ చైర్‌లలో నిలబడటానికి ఇబ్బంది పడుతున్నారన్నారు. ఇకపై ఓవర్‌లోడ్ చేయడాన్ని ఆపమని తాను గట్టిగా అరిచినట్లు తెలిపారు.



బస్సులకు ఒక నిర్దిష్ట పరిమితి, సీనియర్ సిటిజన్లకు ప్రత్యేక స్థలం ఉండాలన్నారు. దీనిపై చట్టబద్ధంగా ముందుకువెళ్లేందుకు తన న్యాయ బృందంతో మాట్లాడుతున్నానని నరేష్ ట్వీట్ లో పేర్కొన్నారు.

# ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేందుకు.. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలు.. ఎక్కడ నుంచంటే..



హైదరాబాద్: హైదరాబాద్ నగరవాసుల ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు హెచ్ఎండీఏ సరికొత్త ఎలివేటెడ్ కారిడార్లను ప్రతిపాదించింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డు వరకు పది కిలోమీటర్ల మేర ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. అలాగే, షేక్‌పేట్ నాలా నుండి గండిపేట సీబీఐటీ వరకు 200 అడుగుల రహదారి విస్తరణతో పాటు భవిష్యత్తులో ఎలివేటెడ్ కారిడార్‌ను డిజైన్ చేస్తున్నారు. ఇప్పటికే ప్యారడైజ్ నుండి శామీర్‌పేట వరకు 18.5 కిలోమీటర్ల కారిడార్ పనులు ఖరారయ్యాయి. ఈ ప్రాజెక్టులు పూర్తయితే నగరం నడిబొడ్డు నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు సిగ్నల్ లేకుండా అతి తక్కువ సమయంలో చేరుకోవచ్చు.హైదరాబాద్ నగరం శరవేగంగా విస్తరిస్తున్న తరుణంలో.. కోర్ సిటీ నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది. ప్రస్తుతం ఉన్న రహదారులు పెరుగుతున్న వాహనాల రద్దీని తట్టుకోలేకపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ భారీ ఎలివేటెడ్ కారిడార్లు , ఎక్స్‌ప్రెస్ వేల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.నగరం నడిబొడ్డు నుండి ఐటీ కారిడార్‌కు వెళ్లే ప్రయాణికుల కోసం ప్రభుత్వం ఒక ప్రతిష్టాత్మక ప్రాజెక్టును సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12 నుండి గచ్చిబౌలి శిల్పా లేఅవుట్ మీదుగా ఔటర్ రింగ్ రోడ్డుకు వెళ్లేలా ఆరు వరుసల ఎక్స్‌ప్రెస్ వే నిర్మించనున్నారు. ఈ రహదారి ఫిలింనగర్, జడ్జెస్ కాలనీ, దుర్గం చెరువు పక్క నుండి టి-హబ్ మీదుగా సాగుతుంది. సుమారు 10 కిలోమీటర్ల పొడవుండే ఈ మార్గంలో 7 కిలోమీటర్ల మేర అత్యాధునిక స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తారు. ఎక్కడా సిగ్నల్ లేకుండా నేరుగా ఔటర్ చేరుకునేలా దీనిని రూపొందిస్తున్నారు.మెహదీపట్నం, టోలిచౌకి నుండి గండిపేట వైపు వెళ్లే వాహనాల కోసం ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేస్తున్నారు. షేక్‌పేట్ నాలా నుండి మణికొండ పైప్‌లైన్ రోడ్డు మీదుగా గండిపేటలోని సీబీఐటీ కాలేజీ వరకు ప్రస్తుతం ఉన్న రోడ్డును 200 అడుగులకు విస్తరించనున్నారు. ఈ వెడల్పైన రహదారిపై భవిష్యత్తులో 7 కిలోమీటర్ల పొడవైన ఎలివేటెడ్ కారిడార్ నిర్మించేలా డిజైన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే పాత ముంబై హైవేపై ఒత్తిడి గణనీయంగా తగ్గుతుంది.సికింద్రాబాద్ ప్యారడైజ్ నుండి శామీర్‌పేట ఔటర్ జంక్షన్ వరకు 18.5 కిలోమీటర్ల ఎలివేటెడ్ కారిడార్ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. సుమారు 2,232 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ ప్రాజెక్టులో 11.65 కిలోమీటర్ల ఆరు వరుసల ఫ్లైఓవర్ ఉంటుంది. హకీంపేట వద్ద భూగర్భ టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్టులో మరో ప్రత్యేకత. ఈ కారిడార్ పూర్తయితే కరీంనగర్, నిజామాబాద్, సిద్దిపేట వైపు నుండి వచ్చే వాహనాలు నగరం లోపలికి వేగంగా రావచ్చు. దీనిని 24 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.హైదరాబాద్‌లో ఈ ఎలివేటెడ్ కారిడార్లు ప్రయాణ సమయాన్ని తగ్గించడమే కాకుండా.. నగర ఆర్థిక వ్యవస్థపై కూడా సానుకూల ప్రభావం చూపుతాయి. గచ్చిబౌలి, కొండాపూర్ వంటి ప్రాంతాల్లో పని చేసే లక్షలాది మంది ఉద్యోగులకు ఈ కొత్త కనెక్టివిటీ రోడ్లు గొప్ప ఉపశమనాన్ని ఇస్తాయి. ట్రాఫిక్ జాంలు తగ్గడం వల్ల ఇంధన వినియోగం తగ్గి.. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పడుతుంది.మణికొండ, గండిపేట, శామీర్‌పేట పరిసర ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడటం వల్ల ఆయా ప్రాంతాల్లో నివాస గృహాలకు డిమాండ్ పెరుగుతుంది. మెట్రో రైలు, ఈ కొత్త ఎలివేటెడ్ కారిడార్ల మధ్య అనుసంధానం ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. నగరం నలుమూలల నుండి ఔటర్ రింగ్ రోడ్డుకు గ్రీన్ ఛానెల్ కనెక్టివిటీని ఏర్పాటు చేయడం ద్వారా హైదరాబాద్‌ను అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలున్న నగరంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశం.

# India calls Pakistan bluff at the United Nations

India has long been a victim of the horrors of terrorism. From the streets of Mumbai to the valleys of Kashmir, the cost of terrorism has been unbearable — not just in numbers, but in the trauma, grief, and disruption it has brought to countless lives. Over the past four decades, thousands of Indian citizens have been killed in terrorist attacks, many of them orchestrated or supported by cross-border elements. This is not merely a statistic — it is a humanitarian crisis, a gross violation of peace, and a constant assault on a democratic nation's right to safety, development, and sovereignty.The turning point came with Operation Sindoor and India's suspension of the Indus Waters Treaty. In the aftermath of the Operation Sindoor India has launched a diplomatic offensive to expose Pakistan's bluff. It has sent delegations to various countries to sensitise the world of its concerns. The recent Pahalgam attack revealed concrete cross-border linkages that left India with no choice but to act. Operation Sindoor was launched not out of aggression, but necessity — to dismantle terror infrastructure that has repeatedly targeted Indian soil.India's resolve has now been carried to the global platform. At the UN, India's Permanent Representative to the United Nations, Ambassador Parvathaneni Harish, laid bare the reality of Pakistan's consistent violations — not only of bilateral treaties such as the Indus Waters Treaty, but of international norms and basic human decency. Harish, declared that the 65-year-old treaty — signed in good faith in 1960 — will remain in abeyance until Pakistan ends its state-sponsored terrorism. Harish condemned Pakistan as the "global epicentre of terror," highlighting that over 20,000 Indians have lost their lives in terror attacks over the past four decades.Pakistan has long projected a narrative of victimhood while simultaneously fuelling cross-border terrorism that threatens peace in South Asia. The Indus Waters Treaty, signed in 1960 as a symbol of cooperation, was entered into by India in good faith. India has upheld the treaty's terms for over six decades, even in the face of wars and terror attacks. But the persistent abuse of India's trust and the blatant weaponisation of terror have forced New Delhi to act.India's decision to suspend the Indus Waters Treaty on April 23, following the Pahalgam attack, is not an act of war but a signal — a diplomatic stance that terrorism and dialogue cannot coexist. When a state sponsors, harbours, and glorifies terrorism, it does not merely threaten one nation — it becomes a menace to global peace. By raising the issue at the UN, India is not just defending its own people — it is calling upon the international community to recognise and act upon a shared responsibility. India has exercised extraordinary patience. It has endured pain, loss, and betrayal with restraint and maturity.Recently, it strongly criticised Pakistan at the United Nations for spreading disinformation about the Indus Waters Treaty.The world must choose — between appeasement and accountability, between narratives and facts, between inaction and justice.

# Feeding the mind: From toxic thoughts to infinite power

Seeing to this, neglecting that, once the mind stops setting one thing against the other, it is no longer craves pleasure — Sage Ashtavakra.We ignore at our peril that food has a prodigious impact on our system. Humans do not quite comprehend this vital aspect of our existence. An improper diet first takes a toll on the metabolism and then attacks other organs of the body. Simply put intake of toxic foods generates repugnant thoughts and results in a weak mind and body.Wellness of body and mind lies in consumption of superfoods. They consist of seasonal fruits and salads which get digested within 30 to 45 minutes.A normal vegetarian diet which is not too spicy or sweet is absorbed by the system in about 6 to 7 hours. Non-vegetarian fare normally takes around 72 hours to assimilate. During this period toxins accumulate and this affects the mind and body. Liquids should certainly not include aerated drinks, and drinks laced with drugs or alcohol.These psychedelic substances blur the thought process apart from wreaking havoc on the mind and body. The human mind is an enigma and a reservoir of potential. But the moot question is as to how do we tap this potential? The mind is constantly on the move. It is hyperactive. It needs a relaxation room, wherein an individual can dump the garbage, declutter it and achieve something useful for the self and the society. The mind is the faculty of consciousness and thoughts. It is an individual's intellect or memory or his attention span or will. To be happy in life and calm the obdurate and recalcitrant mind, human beings should be aware of certain intrinsic laws of nature. These are the Law of Attraction and the Law of Acceptance.The Law of Attraction simply states that if a person is joyful, the individual would attract such people and thoughts into his or her life.

This leads us to various types of personalities. Personality is derived from the Latin word "persona." The mask used by actors in Roman theatre for changing their make-up. Personality refers to our characteristic ways of responding to individuals and situations. Noted Psychologists, Paula Costa and Robert McCrae have developed a five-factor model to elaborate on various psychological traits of human personality.

a) Open to experience-Those who score high on this factor are imaginative, curious, and open to new ideas.

b) Extraversion-People who are socially active, assertive, outgoing, and fun-loving as compared to those who are shy and introverted.

c) Agreeableness-Essentially cooperative, caring, and friendly people. Those opposite to this trait are hostile and self-centred.

d) Neuroticism-These are emotionally unstable people, irritable and hypersensitive. Those opposite to this trait are centred and well-adjusted.

e) Conscientiousness-Those who score high on this attribute are dependable, responsible, hardworking and achievement-oriented. Those on the opposite scale are impulsive.

So, in which quadrant would you place your mind and personality?

Managing time well also has a significant impact on the human mind. Some tools for effective time management —

a) The POSEC METHOD-This is to prioritise by organising, streamlining, economising, and then effectively contributing.

b) Do a SWOT analysis and become a winner.

c) Learn to work in groups and develop the art of delegation.

d) Attempt all hard tasks first.

e) Build flexibility in your schedules or else you will suffer from psychosomatic disorders.

f) Develop hobbies, read books on creativity and self-help books.

g) Every morning and night while being grateful make an inventory of do's, don'ts and must-do's.

h) Learn to say NO. Also, learn to say YES. An oxymoron kind of situation. However, a 'Yes' mind makes an individual take up responsibility. Taking up responsibility only can empower a person.

i) Live life king-size and learn to celebrate. For that, we can do the following:Go for long walks, talk out our problems, hug a person (perhaps someone whom you do not like), write down all our botherations, be in sync with our breath and movement, pursue a passion, be a daredevil, get out of our comfort zone, exercise vigorously, have cold water baths to conquer passion and carnal instincts. Despite practising all techniques, we may not be able to find our place in the sun. So, what does one do? Just surrender to the immense power within ourselves and learn to accept. Realise that "Aham Brahmasmi — I am the infinite reality", as written in Brihadaranyaka Upanishad. Our mind has that immense power. It needs to be harnessed and realised. There are several ways to channelise this energy. There may be some who may practice meditation, breathing techniques and observe silence to quieten minds.There may be others who remain focused by playing a game of tennis and sweating it out or pursue other passions. The aim is to live in the present and remain happy. Feel blessed, feel grateful and feel the abundance. Let your mind not be judgemental and complain and cling on to negativities.

# Bumpier skies: Blame it on climate change

On May 21, 2025, passengers aboard IndiGo Flight 6E-2142 from Delhi to Srinagar endured a nerve-wracking ordeal. Midway through the journey, the aircraft flew straight into a hailstorm and severe turbulence, shaking everyone out of their mid-flight calm. Thanks to the professionalism of the pilots, the plane landed safely in Srinagar, with all 227 passengers unharmed. The aircraft's nose cone, however, bore the scars of a battle with the skies. Many passengers described the flight as a 'near-death experience'. This wasn't an isolated event. Back on February 19, 2024, another IndiGo flight on the same Delhi-Srinagar route encountered similar severe turbulence. Turbulence refers to the unpredictable and irregular movement of air that can cause sudden jolts in an aircraft's path.While the sensation is unsettling, most turbulence isn't dangerous, just discomforting, like driving over potholes at 35,000 feet. It can be caused by mechanical turbulence from airflow disruptions over obstacles like mountains; thermal turbulence from rising warm air, especially during the day; wake turbulence from nearby aircraft — particularly large ones; and the most unpredictable of all, clear air turbulence (CAT), which strikes at high altitudes in seemingly calm skies and is difficult to detect in advance. CAT is especially concerning because it offers no visual cues and often catches both pilots and passengers off guard. Incidents like spilling coffee or meal trays flying in the air due to sudden altitude drop are not uncommon in the aviation industry. In several instances, turbulence caused passengers and in-flight crew walking in the aisle to hit the cabin ceiling during brief moments of weightlessness. In May 2022, a SpiceJet flight from Mumbai to Durgapur faced intense turbulence during descent, injuring 17 people. While turbulence is usually harmless, it can occasionally pack a punch.Frequent flyers, especially those who've been in the air for decades, have begun noticing a disturbing trend: turbulence seems to be getting worse and more common. They're not imagining it. Scientific studies have confirmed a link between climate change and the increased frequency and severity of turbulence. A study from the University of Reading revealed that between 1980 and 2020, severe clear-air turbulence over the North Atlantic increased by 55 per cent, while moderate turbulence rose by 37 per cent and light turbulence by 17 per cent. The study has found that CAT is going up sharply. Over the past 41 years, moderate to severe turbulence has increased by 60 per cent to 155 per cent in many parts of the world, including North Africa, East Asia, the Middle East, the North Atlantic, and the North Pacific. Experts say this kind of turbulence is closely linked to jet streams — fast-moving air currents high up in the atmosphere that aeroplanes often fly through. As the Earth gets warmer, these jet streams are becoming more unstable, leading to more turbulence. The study warns that clear air turbulence is likely to increase even more in the coming years, especially over North Africa, East Asia, and the Middle East. The chances of hitting turbulence are expected to go up with every degree of global warming. India's varied geography, from the towering Himalayas to the arid Thar Desert and the humid coastal regions, makes its airspace especially vulnerable to such disturbances. The monsoon season, in particular, creates rapid shifts in atmospheric conditions, increasing the risk of turbulence. With climate change exacerbating these patterns, Indian airspace will likely see even more frequent and intense turbulence, pushing the aviation sector to adapt accordingly. Fortunately, the aviation industry is evolving to meet the challenge. Pilots undergo rigorous training, including simulation of extreme weather and turbulent conditions. Modern aircraft are fitted with advanced systems to detect turbulence ahead, and meteorological tools are increasingly accurate at forecasting trouble spots. Flight 6E-2142 is one example of how preparedness, training, and calm decision-making can turn a frightening situation into a safe landing. Airlines also emphasise the importance of keeping seat belts always fastened, since even the best equipment and training can't always outmatch unpredictable weather. So, the next time your flight hits turbulence and your coffee ends up on your lap, take a deep breath and think — it's not a disaster, just Earth's subtle reminder that even at 30,000 feet, we can't outrun the chaos we've unleashed through climate change.

# Beyond GDP: Why happiness hinges on human connection

From Bhutan's early emphasis on Gross National Happiness to Finland's continued reign as the world's happiest nation, the evidence is clear: Sustainable development must prioritise human relationships and emotional well-being as much as economic growth This year's World Happiness Report (WHR), published by the Well-being Research Centre, Oxford, in partnership with Gallup and the UN Sustainable Development Solutions Network, focused on the importance of 'caring and sharing' and underlined that 'happiness isn't just about wealth or economic growth, but, rooted in trust, kindness, and social connection'. The report highlighted that for stronger communities and economies, the world 'must invest in human relationships'.As the world deliberated on a holistic approach to development, in the 70s, Bhutan proposed the term 'gross national happiness (GNH)', taking into account people's happiness alongside economic growth.In 2006, Gallup organised global research to gauge the 'quality of people's lives, their emotional state, attitudes, behaviours, and other aspects of behavioural economics', on a three-year average of life experiences on a 0–10 Cantril Self-Anchoring Striving Scale or the Cantril Ladder.About 3.4 per cent of people assessed their lives as a 10 — the best possible life and only 1.6 per cent considered their lives a zero — the worst possible life. In 2021, the number of people living their best lives more than doubled (to 7.4 per cent), while the number of people living their worst lives more than quadrupled (to 7.6 per cent).The 20 per cent of those who rated their lives as the best had an average life rating of 8.9, and the 20 per cent of those who rated their lives as the worst had an average life rating of 1.2 and the gap in the life ratings was 7.7 points, the highest in the history of Gallup's global tracking — indicating a rise in unhappiness.The 20 per cent of those reporting a great life had experienced work satisfaction, good physical health, little financial stress, had loved ones to turn to for help, and lived in great communities.In 2022, Gallup's book Blind Spot, based on about five million surveys in 170 countries, showed a rise in the Negative Experience Index by 10 points since 2007 and concluded that social well-being inequality has affected average life evaluations more than income inequality.In the new millennium — as emerging technologies seriously affect people's thinking, lifestyle, socialising and work culture — evidence from 113 countries and territories (2000–2019) revealed that loneliness has turned into a widespread problem. In 2023, an analytical study by Gallup and Meta in more than 140 countries, titled 'The Global State of Social Connections,' disclosed that 'almost 1 in 4 people feel lonely across the world'.The highest rates of loneliness were found among the young adult population, with almost 27 per cent of them feeling 'fairly lonely or very lonely'. While loneliness affects both men and women equally, at around 24 per cent, in more than 79 countries, there were higher rates of self-reported loneliness among women.A study conducted in 2021 in 37 countries found that 'school loneliness among adolescents had globally increased significantly between 2012 and 2018, particularly among girls'.Globally, social isolation and loneliness are increasingly recognised as a priority public health concern across all age groups (WHO). Researchers studying the link between loneliness and health find that both objective solitude, like living alone and subjective loneliness like frequent self-reported feelings of loneliness are correlated with higher morbidity and higher mortality. Several studies also consistently demonstrate a strong correlation between social connections and various positive outcomes — such as improved mental and physical health, increased life expectancy, and greater life satisfaction.The feeling of being connected to others helps combat loneliness, reduces stress and anxiety, and fosters a sense of belonging — all of which contribute to a happier and more fulfilling life, researchers maintained. In India, health experts warned about the emerging 'dementia epidemic' and other mental health disorders.India, which traditionally has a strong social support system, however, a study (LASI 2017–18) divulged that 20.5 per cent of adults (45 years and above) experienced moderate loneliness, while 13.3 per cent reported severe loneliness. A 2013 study attributed various socio-economic factors like high poverty rate, unplanned urbanisation, rapid industrialisation, and breakdown of traditional family structures, etc, as the contributing factors. Investments in social connection are critical to creating productive, resilient, and stable economies (WHO).Happiness researchers established that 'happy people are, indeed, productive people, and that the brains of happy individuals function optimally with enhanced cognitive abilities — which translate directly into higher productivity levels', and that workers, when happy, are 13 per cent more productive (Oxford University's Saïd Business School). While 'societies with high social capital outperform those with low social capital in terms of subjective well-being (SWB) and economic development' (Sachs, 2015).Though there is some evidence that income and growth improve happiness over time (Sachs et al., 2012), there is also evidence that elements of happiness can improve economic growth. It is the anti-stress lifestyle of the Finns that led to a culture of innovation (Emma Seppälä, Yale University) and the importance of work — life balance, which made the Finns happy and productive (Johanna Jäkälä, Finland Promotion Services).No wonder Finland continues to hold the top slot in happiness ranking for the eighth year in a row. Over the years, the findings of the WHRs made the world realise that the feelings of happiness differ across societies for identifiable reasons — while happiness scientists espoused that limiting factors could be addressed through suitable policy interventions.It is high time that world leaders think beyond GDP, reorient their economic thinking towards sustainability, and ensure good governance through efficient and equitable provision of public goods, social safety nets, community engagement, and social connections for a happier world.To build a truly prosperous world, nations must look beyond economic metrics and prioritise social well-being. Investing in human connection, mental health, and inclusive


# Delhi's stray cows and dogs

A recent remark attributed to Delhi Mayor Raja Iqbal Singh — suggesting that citizens would soon be "liberated" from cows and dogs — deserves serious scrutiny. They are manifestations of the same eternal soul as humansA reported comment by Delhi's mayor, Raja Iqbal Singh, on the issue of cows and dogs, deserves attention. According to an English translation of his comment in Hindi, he said that the problem would be discussed at the first meeting (presumably of the Municipal Corporation of Delhi) and the people of Delhi would very soon be "liberated" from these things.While much would depend on the nature of the steps that would be contemplated, one needs to point out here that the use of the word mukti (liberation) was unfortunate. It tends to suggest that their presence among humans was undesirable, when, particularly the cow, is revered by an overwhelming majority of Indians as holy, being a manifestation of Divinity. She is referred to as "Gau Mata" or "Mother Cow" in popular Hindu religious discourse. The Rig-Veda refers to cows as devis.Further, it says that everyone should ensure that cows are free from misery and kept healthy. It also says, "May the cows be [for our] affluence." Beseeching Indra for the grant of cattle, it says that cows are Indra. The Sama Veda describes the cow as "being like our mother." The Yajur Veda compares the dawn and twilight to "two great and generous mother cows."In the Aranya Parva of the Mahabharata, Dharma, in the form of a yaksha, speaks to the Pandava brothers in the voice of a crane in the lake at Dwaityavana. Rishi Chyavana said in the Anushasana Parva of the same epic, that cows received the worship of all the worlds and were regarded as the source of nectar. They were the stairs to heaven and goddesses competent to give everything and grant every wish. Nothing else in the world was as high or superior.According to the Padma Purana, cows are homes of the Goddess of wealth. They are untouched by sins. There exists a fine relationship between men and cows. A home without a cow is like one without dear ones. Cows, which enjoy an exalted position in the Hindu worldview need to be treated with respect, to be cherished and cared for and not considered "things" from whose presence people in Delhi have to be liberated.Stray dogs are covered by the values shaped by the Upanishads and the Vedas, the Ramayana, Mahabharata and the Puranas. Swami Vivekananda, one of the greatest religious leaders ever, summed up the essence of these values eloquently when he said in the course of his seminal speech on Vedantism in Jafna, Sri Lanka, in January, 1897, "In every man and in every animal, however weak or wicked, great or small, resides the same omnipresent, omniscient soul. The difference is not in the soul, but in the manifestation. Between me and the smallest animal, the difference is only in manifestation, but as a principle he is the same as I am, he is my brother, he has the same soul as I have. This is the greatest principle that India has preached. The talk of the brotherhood of man becomes in India the brotherhood of universal life, of animals, and of all life down to the little ants-all these are our bodies. Even as our scripture says, 'Thus the sage, knowing that the same Lord inhabits all bodies, will worship everybody as such.' That is why in India there have been such merciful ideas about the poor, about animals, about everybody, and everything else." The central message here is that there is no difference between humans and animals; in whom "resides the same omnipresent, omniscient soul."Also, the "talk of the brotherhood of man becomes in India the brotherhood of universal life, of animals, and of all life down to little ants." Stray dogs, are animals and, if Swami Vivekananda's words are not to be dismissed summarily, are our brothers and have to be treated as such. They too are not "things" from whose presence we



have to be liberated. The view that humans and stray dogs have to be treated on the same footing is underlined by an incident narrated in the Uttarakanda (Concluding Book) of Krittibas Ojha's Bengali rendering of Maharishi Valmiki's Saptakanda Ramayana (Ramayan in Seven Kandas or Books), commonly known as Krittibas Ramayana. According to the account, one day, as Rama was holding court in Ayodhya and Lakshmana was guarding the entrance, a white dog, tired and hungry after a long journey, lame in one leg and with a thick clot of blood on his head, arrived weeping. He touched Lakshmana's feet. On being asked about the reason of his coming, he said he would relate his sorrow to Rama if the latter permitted him to do so. Rama asked for the dog to be brought to his presence. Singing Rama's praise with folded hands and weeping, he said that a sanyasin had hit him for no fault of his, and pleaded that the court asked the sanyasin what was his fault. Rama had the sanyasin brought to his presence. How could, he asked, a Sanyasin be so cruel to an animal? The sanyasin stated that after reciting prayers on the banks of the Ganga for the whole day, he was going to the city to beg for alms.His whole body burning with hunger, he found the dog sleeping on the road occupying the whole of it. On his refusing to move, sanyasin got angry and hit him with a stick. On Rama asking the courtiers for their views, they said that the sanyasin was guilty as he could easily have walked on one side of the road. When it came to punishment, the dog suggested that the sanyasin be made the king of Kalinjar.As this caused general surprise, the dog explained that he was the king of Kalinjar in his previous birth and, under a curse by Shiva, everyone who became Kalinjar's king, was reborn as a dog. The incident underscored two important points. First, Rama, an incarnation or Vishnu, held that the dog, obviously a stray living in the streets, was entitled to justice not just against any human being but a sanyasin. In fact, going further, he made the sanyasi the king of Kalinjar at the dog's behest. Second, according to Rama whose reign is held in the Hindu tradition as the best form of government there could ever be, being cruel to an animal was tantamount to abandoning one's dharma. He had asked the sanyasin when the latter came, "Why have you abandoned your dharma and are cruel to animals?"It follows that the obligation of moral conduct that human beings have towards one another, also extends to animals. This is most sharply underlined by an account in the Mahaprasthanika Parva of the Mahabharata. According to it, a small brown dog appeared from nowhere and began following the five Pandava brothers and Draupadi in their last journey.To dwell on the account, which is widely known, briefly, he was the last one to remain with Yudhishthira while Draupadi and the four Pandava brothers fell dead on the way. Yudhishthira refused to join Indra, who had come in his flying chariot to take him to heaven in his mortal form, without the dog.As Indra argued, Yudhishthira said that all his punya would vanish if he abandoned the dog, who was dependent on him. It would be a crime worse than killing a brahmin. Finally, any plan of action relating to stray dogs has to be in accordance with the Animal Birth Control Rules, 2023, enacted by the Ministry of Fisheries, Animal Husbandry and Dairying on March 10, 2023.







# వైభవ్ సూర్యవంశీ ఫటాఫట్ 190 ఇన్నింగ్స్...! బీహార్ వరల్డ్ రికార్డ్...!



భారత క్రికెట్లో తన మెరుపులతో వరుసగా రికార్డులు చెరిపేస్తున్న బీహార్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఇవాళ మరో భీకర ఇన్నింగ్స్ ఆడాడు. అరుణాచల్ ప్రదేశ్ తో జరుగుతున్న లిస్ట్ ఏ మ్యాచ్ లో ఏకంగా 190 పరుగులు చేశాడు. దీంతో బీహార్ ఎవరూ ఊహించని విధంగా 574 పరుగులు చేసి ఏకంగా వరల్డ్ రికార్డు సృష్టించింది. వైభవ్ భారీ ఇన్నింగ్స్ సాయంతో బీహార్ ఈ అరుదైన స్కోరు సాధించింది.లెఫ్ట్ హ్యాండ్ స్టార్ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ 84 బంతుల్లోనే 190 పరుగులు చేసి ఇవాళ మరో చరిత్ర సృష్టించాడు. ఇన్నింగ్స్ ఆరంభం నుంచీ బౌలర్లపై తనదైన శైలిలో ఎదురుదాడికి దిగిన వైభవ్.. మైదానం నలువైపులా సిక్సర్లు, ఫోర్లతో విరుచుకుపడుతూ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదేశాడు. ఇది భారత్ తరఫున రెండో వేగవంతమైన సెంచరీగా నమోదైంది. ఆ తర్వాత కూడా దూకుడు కొనసాగించిన సూర్యవంశీ.. 84 బంతుల్లో 190 చేసి తృటిలో డబుల్ సెంచరీ కోల్పోయాడు. అప్పటికే బీహార్ 27 ఓవర్లలో 260 పరుగులు దాటింది.వైభవ్ సూర్యవంశీ తన 190 పరుగులు సాధించే క్రమంలో అనేక ప్రపంచ రికార్డుల్ని బద్దలు కొట్టాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో సెంచరీ చేసిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు.అలాగే ఈ ఫార్మాట్‌లో అత్యంత వేగవంతమైన 150 పరుగులు చేసిన ఎబి డివిలియర్స్ రికార్డును కూడా బద్దలు కొట్టాడు.దీంతో బీహార్ జట్టు ఒకే లిస్ట్ ఎ మ్యాచ్‌లో 'ప్రపంచ రికార్డు'లో నాలుగో స్థానంలో నిలిచింది. అరుణాచల్ ప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో బీహార్ జట్టు, 2022లో అరుణాచల్‌పై నమోదు చేసిన తమిళనాడు జట్టు 506/2 పరుగులను అధిగమించి, 574/6 'ప్రపంచ రికార్డు' ఇన్నింగ్స్ స్కోరుతో జాబితాలో నంబర్ 1 స్థానాన్ని కైవసం చేసుకుంది.

# ట్రెండింగ్‌లో తెలుగమ్మాయి.. స్వర్ణం గెలిచినా ఒక్కరు పట్టించుకోలేదు!





భారత హర్డిల్ క్వీన్, తెలుగు తేజం జ్యోతి యర్రాజీ పేరు సోషల్ మీడియా వేదికగా మారుమోగుతోంది. ఆమెపై సానుభూతి చూపుతూ నెటిజన్లు ఓ వీడియోను షేర్ చేస్తున్నారు. క్రికెట్ మత్తులో ఉన్న దేశం ఓ గొప్ప క్రీడాకారిణి విజయాన్ని గుర్తించలేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.క్రికెటర్లు విజయం సాధిస్తే కోట్ల రూపాయాల నజరానాను ప్రకటించే ప్రభుత్వం.. ఇతర క్రీడాకారులను పట్టించుకోవడం లేదని, అభిమానులు కూడా ఇతర క్రీడల వైపు ఆసక్తి చూపించడం లేదని మండిపడుతున్నారు. అభిమానులు షేర్ చేస్తున్న ఈ వీడియోలో జ్యోతి యర్రాజీ స్వర్ణ పతకం గెలవగా.. స్టేడియంలో ఒక్క ప్రేక్షకుడు కూడా లేడు. పూర్తిగా ఖాళీగా ఉన్న స్టేడియంలో ముగ్గురు విజేతలు మాత్రమే ఉన్నారు.అయితే ఈ వీడియోను చూసి నెటిజన్లు ఇటీవల జరిగిందని పొరబడుతున్నారు. కానీ ఈ ఏడాది మేలో దక్షిణ కొరియాలోని గుమీ వేదికగా జరిగిన 2025 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు చెందిన వీడియో ఇది. ఈ టోర్నీలో మహిళల 100 మీటర్ల హర్డిల్స్‌లో పోటీపడిన జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లతో గోల్డ్ మెడల్ గెలిచి, ఛాంపియన్‌షిప్ రికార్డును కూడా ఆమె సొంతం చేసుకుంది.మే 29న జరిగిన ఈ ఫైనల్ రేస్‌కు వర్షం అంతరాయం కలిగించింది. దాంతో ఈ స్టేడియం పూర్తిగా ఖాళీ అయింది. ఒక్క ప్రేక్షకుడు లేకున్నా.. జ్యోతి ఏ మాత్రం ఒత్తిడికి లోనుకాకుండా అద్భుతంగా పోరాడింది. జపాన్‌కు చెందిన యుమి తనాకా(13.04 సెకన్లు), చైనాకు చెందిన యానీ వు (13.12 సెకన్లు) వరుసగా రెండు, మూడో స్థానాల్లో నిలిచారు.విశాఖపట్టణానికి చెందిన 25 ఏళ్ల జ్యోతి యర్రాజీ నిరుపేద కుటుంబం నుంచి స్టార్ అథ్లెట్‌గా ఎదిగింది. జ్యోతి యర్రాజి తండ్రి సూర్యనారాయణ స్థానికంగా సెక్యూరిటీ గార్డు. తల్లి కుమారి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తోన్నారు. రిలయన్స్ ఫౌండేషన్ యూత్ స్పోర్ట్స్ సహకారంతో జ్యోతి యర్రాజీ అథ్లెటిక్స్‌లో రాణిస్తోంది. ఆమెకు సంబంధించిన ట్రైనింగ్, న్యూట్రిషన్ రిలయన్స్ ఫౌండేషన్ చూసుకుంటుంది. ఎన్ని విజయాలు సాధించినా.. తనకు ప్రభుత్వం నుంచి సహకారం అందడం లేదని గతంలో మైఖేల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతి యర్రాజీ చెప్పుకొచ్చింది.

# రేజర్ టైటిల్ గ్లింప్స్:బ్రూటాలిటీకి పరాకాష్టలా ఉందే!




సరికొత్త కథలతో విభిన్నమైన క్యారెక్టర్లతో సినిమాలు చేస్తూ దర్శకుడిగా ప్రత్యేకతను చాటుకున్నారు నటుడు, దర్శకుడు రవిబాబు. నటుడిగా, దర్శకుడిగా కొంత విరామం తీసుకున్న రవిబాబు మళ్లీ ఓ క్రేజీ కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇంత వరకు కామెడీ, లవ్‌స్టోరీస్, హారర్ థ్రిల్లర్స్‌ని రూపొందించిన రవిబాబు ఈ సారి తన పంథా మార్చి అత్యంత క్రూరమైన యాక్షన్ థ్రిల్లర్‌తో ప్రేక్షకుల్ని వణికించబోతున్నాడు. తనే నటిస్తూ డైరెక్ట్ చేస్తున్నాడు.అత్యంత క్రూరమైన డార్క్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ మూవీకి రేజర్ అనే టైటిల్‌ని ఖరారు చేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మేకర్స్ బుధవారం విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినీ లవర్స్‌ని షాక్‌కు గురి చేస్తోంది. సురేష్ ప్రొడక్షన్స్, ఫ్లైయింగ్ ఫ్రాగ్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ మూవీ గ్లింప్స్ స్టార్టింగ్‌లోనే ఇది 18 ప్లస్ వాళ్లకు మాత్రమేనని, వీక్ హార్ట్ ఉన్న వాళ్లకు ఈ కంటెంట్ సూటబుల్ కాదని డిస్‌క్లైమర్ వేసి గ్లింప్స్‌ని స్టార్ట్ చేశారు.రెండు చేతులు పైకి కట్టేసిన వ్యక్తి ఉన్నట్టుండి కిందపడిపోవడం.. చేతులు కట్ కావడం.. నేలప పడుకుని ఉన్న వ్యక్తిని మరో వ్యక్తి తన్నితే సగ భాగం విడిపోయి బ్లడ్ కారడం...ఎడమ చేతితో ఓ వ్యక్తి తల పట్టుకుంటే తల చేతిలోనే ఉండి బాడీ మొత్తం కట్ అయి నేపై పడిపోవడం... ఒళ్లు గగుర్పోడుస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే రక్త పాతం నేపథ్యంలో రూపొందిన సినిమాలకు ఇది పరాకాష్టలా ఉంది. అంతే కాకుండా బ్రూటాలిటీకి పతాక స్థాయిలో ఉండటంతో అంతా షాక్‌కు గురవుతున్నారు.ఇందులోని కీలక పాత్రలో రవిబాబు నటిస్తున్నాడు. తనే ఈ హత్యలు చేస్తున్నట్టుగా టైటిల్ గ్లింప్స్‌లో చూపించడం..గ్లింప్స్ రిలీజ్‌కు ముందు చెవిని కోసి బ్లడ్ కారుతుండా దాన్నిగాజు టీ గ్లాస్‌లో పెట్టిన స్టిల్ %-%రేజర్%-% మూవీని రవిబాబు ఎంత హింసాత్మకంగా తెరకెక్కిస్తున్నాడో స్పష్టమైంది. గ్లింప్స్ వీడియోతో పూర్తిగా క్లారిటీ వచ్చేసింది. గ్లింప్సే ఇంత హింసాత్మకంగా ఉంటే సినిమా అంతా ఏరేంజ్‌లో హింసతో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.గ్లింప్స్‌లో రౌడీలని ఎలాంటి కనికరం లేకుండా రవిబాబు పార్ట్‌లు పార్ట్‌లుగా నరికి చంపడం వంటి సన్నివేశాలు సినిమాపై అంచనాల్ని, మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్‌కి చేరకుంది. రవిబాబు మెయిన్ లీడ్ రోల్ గురించి తప్ప ఇతర క్యారెక్టర్లు, టెక్నీషియన్‌ల గురించి ఇప్పటి వరకు వెల్లడించని మేకర్స్ త్వరలోనే పూర్తి క్రూకు సంబంధించిన వివరాల్ని వెల్లడించనున్నారట. రవిబాబు ఫస్ట్ టైమ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో చేస్తున్న ఈ మూవీని వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు.

# బేడీల చేతితో తుపాకి పడితే.. రష్మిక 'మైసా' టీజర్ మాటల్లేవ్ అంతే..!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న నుంచి నెక్స్ట్ రాబోతున్న ఇంట్రెస్టింగ్ మూవీ మైసా. రవీంద్ర పుల్లే డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను అన్ ఫార్ములా ఫిలింస్ బ్యానర్ లో అజయ్, అనీల్ సత్యపురెడ్డి, సాయి గోపా నిర్మిస్తున్నారు. ఈ సినిమా నుంచి లేటెస్ట్ గా ఫస్ట్ గ్లింప్స్ రిలీజైంది. రష్మిక మరో ఇంట్రెస్టింగ్ రోల్ తో సర్ ప్రైజ్ చేయబోతుందని అనిపిస్తుంది. జస్ట్ టీజర్ గ్లింప్స్ తోనే మైసా రేంజ్ ఏంటన్నది శాంపిల్ చూపించారు. రవీంద్ర పుల్లే ఎంతో ఇంటెన్స్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నారు.గ్లింప్స్ లో రష్మిక ఇంటెన్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అన్నిటికీ మించి ఆ డైలాగ్స్ ఆడియన్స్ కి గూస్ బంప్స్ వచ్చేలా చేస్తున్నాయి. రష్మిక స్టోరీ సెలక్షన్ ని మరోసారి సూపర్ అనేలా మైసా గ్లింప్స్ ఉంది. తన కూతురు గురించి ఒక తల్లి ఎలివేషన్ ఇస్తూ చెప్పిన డైలాగ్స్ అదరగొట్టాయి. ముఖ్యంగా రష్మికని అలా బ్లడ్ బాత్ లుక్ లో చూసి ఆడియన్స్ షాక్ అవుతున్నారు.తను ఎంచుకునే ప్రతి రోల్ కి ప్రాణం పెట్టేస్తుంది రష్మిక. ఆమె కెరీర్ లో మైసా మరో అద్భుతమైన సినిమాగా మిగిలేలా ఉంది. ముఖ్యనంగా ఆమె లుక్, ఇంటెన్స్ అంతా కూడా కథకు చాలా బలంగా సపోర్ట్ చేసేలా ఉన్నాయి. రవీంద్ర పుల్లే డైరెక్షన్ లో తెరకెక్కుతున్న ఈ మైసా సినిమా పాన్ ఇండియా రిలీజ్ ప్లాన్ చేస్తున్నారు.రష్మిక మందన్న మరోసారి తన సత్తా చాటేలా మైసా సినిమాతో రాబోతుంది. టీజర్ తోనే అదుర్స్ అనిపించిన ఈ చిత్రయూనిట్ సినిమాతో ఇంకా ఎంత సర్ ప్రైజ్ చేస్తారన్నది ఇంట్రెస్టింగ్ గా మారింది. నేషనల్ క్రష్ రష్మిక రీసెంట్ గా ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలో ఒక అదిరిపోయే రోల్ తో సర్ ప్రైజ్ చేసింది. ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతోనే సూపర్ అనిపించుకున్న రష్మిక ఇప్పుడు మైసాతో మరోసారి సూపర్ అనిపించేలా చేయబోతుంది. నేషనల్ క్రష్ రష్మిక ఫ్యాన్స్ అంతా మైసా లో రష్మిక యాక్షన్ అడ్వెంచర్ తో ఫుల్ ఫీస్ట్ పొందే ఛాన్స్ ఉందనిపిస్తుంది.రష్మిక మందన్న ప్రతి సినిమాకు ఫుల్ ఎఫర్ట్ తో ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తుంది. ఇక మైసా లాంటి ఛాలెంజింగ్ రోల్స్ ఆమెలో ఉన్న ప్రతిభని మరింత బయట పెట్టేలా చేస్తాయి. స్టార్ హీరోయిన్ గా ఓ పక్క కమర్షియల్ సినిమాలు చేస్తూనే మైసా లాంటి ఛాలెంజింగ్ రోల్స్ చేయడం ఈతరంలో రష్మిక వల్లే అవుతుంది అనిపించేలా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వస్తుంది రష్మిక. మైసా గ్లింప్స్ ఇన్ స్టంట్ గూస్ బంప్స్ ఇవ్వగా సినిమా కూడా అదే రేంజ్ లో ఉంటే మాత్రం నేషనల్ క్రష్ కాదు మరోసారి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా రష్మిక పేరు మారుమోగుతుందని చెప్పొచ్చు.

# తారక్ ప్లేస్ లోకి బన్నీ.. గురూజీ న్యూ ప్లాన్ ఇదే!



మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ప్రస్తుతం వెంకటేశ్ తో ఆదర్శ కుటుంబం అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. క్లాస్, ఫ్యామిలీ ఆడియెన్స్ కు నచ్చేలా ఈ సినిమాను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. వచ్చే ఏడాది సమ్మర్ లో ఈ సినిమాను రిలీజ్ చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. అయితే త్రివిక్రమ్ ఆ తరువాత చేయబోయే భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గురించి ఇప్పుడు ఇండస్ట్రీలో ఒక ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది.?నిజానికి త్రివిక్రమ్ ఒక భారీ మైథాలజికల్ ఫాంటసీ కథను ఎప్పటి నుంచో సిద్ధం చేస్తున్నారు. అల్లు అర్జున్ తో చాలాసార్లు చర్చలు జరపడమే కాకుండా అప్పట్లో ఒక అనౌన్స్మెంట్ కూడా ఇచ్చారు. కానీ మళ్ళీ హఠాత్తుగా లైన్ లోకి ఎన్టీఆర్ రావడం ఆశ్చర్యాన్ని కలిగించింది. బన్నీ అప్పట్లో పుష్ప 2తో బిజీ అవ్వడం ఆ తరువాత వెంటనే అట్లీ తో కలవడంతో త్రివిక్రమ్ ఎన్టీఆర్ వద్దకు వెళ్లాల్సి వచ్చింది. ఇది కార్తికేయ స్వామి ఇతివృత్తంతో సాగే అద్భుతమైన కథ అని, రామాయణం కంటే పెద్ద ప్రాజెక్ట్ అవుతుందని నిర్మాత నాగవంశీ గతంలోనే హింట్ ఇచ్చారు.ఈ సినిమా కోసం ఎన్టీఆర్ మురుగా: ది లార్డ్ ఆఫ్ వార్ పుస్తకం చదువుతున్న ఫోటోలు బయటకు రావడంతో, తారక్ త్రివిక్రమ్ కాంబో ఫిక్స్ అని అందరూ డిసైడ్ అయ్యారు. ?కానీ ఇక్కడే అసలు ట్విస్ట్ చోటుచేసుకుంది. లేటెస్ట్ సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్ విషయంలో త్రివిక్రమ్ మళ్ళీ ప్లాన్ మార్చినట్లు తీసుకున్నట్లు తెలుస్తోంది. ?అంటే ఎన్టీఆర్ స్థానంలో ఇప్పుడు అల్లు అర్జున్ ఈ మైథాలజికల్ సినిమాలో నటించే ఛాన్స్ గట్టిగా కనిపిస్తోంది. ఎన్టీఆర్ బిజీగా ఉండడంతో ఇప్పుడు బన్నీకి షిఫ్ట్ అయినట్లు తెలుస్తోంది. ముగ్గురి మధ్యలో మంచి బాండింగ్ ఉండడంతో ఫ్రెండ్లీగానే మార్పులు జరిచినట్లు సమాచారం.జులాయి, సన్నాఫ్ సత్యమూర్తి, అల వైకుంఠపురములో తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో సినిమా అంటే అంచనాలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పైగా ఇలాంటి హిస్టారికల్ పాయింట్ తో బన్నీని చూడటం ఫ్యాన్స్ కు కొత్త కిక్ ఇస్తుంది.?ప్రస్తుతం బన్నీ.. అట్లీ దర్శకత్వంలో ఓ భారీ సినిమా చేస్తున్నారు. దాదాపు 700 కోట్ల బడ్జెట్ తో సైన్స్ ఫిక్షన్, మాస్ యాక్షన్ బ్యాక్ డ్రాప్ లో ఈ సినిమా తెరకెక్కుతోంది. వచ్చే ఏడాది ఈ సినిమా రిలీజ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన వెంటనే బన్నీ.. త్రివిక్రమ్ సినిమా కోసం డేట్స్ కేటాయించే ప్లాన్ లో ఉన్నారట.?అన్నీ కుదిరితే 2027 మార్చిలో ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. ఈలోపు త్రివిక్రమ్ వెంకటేశ్ సినిమాను పూర్తి చేసి, ప్రీ ప్రొడక్షన్ పనులపై ఫుల్ ఫోకస్ పెడతారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించే ఈ విజువల్ వండర్ ఇండియన్ స్క్రీన్ మీద సరికొత్తగా ఉంటుందట. స్టోరీ, విజువల్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉండేలా ప్లాన్ చేస్తారట. ఇక ఈ కలయికపై అసలు క్లారిటీ ఎప్పుడు వస్తుందో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM